ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 13-03-2026 పేజీలు : 16



## రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

ఘనాపూర్ హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు- పాల్గొన్న ఎంఈఓ అశోక్, ఎమ్మార్వో పురుషోత్తం

14 పేజీలో...

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు..

- కెరీర్ గైడెన్స్, బాలికల సాధికారత, స్వీయ రక్షణపై నిపుణుల దిశానిర్దేశం

-పది పరీక్షలపై విద్యార్థులకు పకడ్బందీ సూచనలు

- విద్యార్థులకు 100 యోగా మ్యాట్స్ అందజేసిన హెచ్ఎం అంజిలయ్య

15 పేజీలో...

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



16 పేజీలో...

## సిరిసిల్ల సెస్ కార్మికుల 72 గంటల విధుల బహిష్కరణకు మద్దతు

- కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

16 పేజీలో...

# తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ

### నెట్ ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 12 (విజన్ ఆంధ్ర) : నెట్ ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. హాజరైన పరిశ్రమలు ఒ ఐటీ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు, సినీ నటుడు రానా దగ్గుబాటి, నెట్ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ శ్రీ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని అదే విధంగా నెట్ ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్ ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరుతున్న.. ప్రపంచం లో ఉన్న 500 పెద్ద కంపెనీలు తెలంగాణ కు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాం.. తెలంగాణ అంటేనే వ్యాపారం..అని అన్నారు.

నాకు సినిమా ల పైన ఆసక్తి. నా బాల్యం నుంచి ఇప్పటి వరకు సినిమా లో అనేక మార్పులు వచ్చాయి..

బాహుబలి, కల్కి, ఆర్.ఆర్.ఆర్, అరుంధతి వంటి అత్యనున్నత సాంకేతిక తో కూడిన సినిమాలు వచ్చాయి.. చెన్నైలో ఉన్న సినిమాను ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర రావు హైదరాబాద్ కు తీసుకువచ్చారు




- etflix హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే .. మా దృష్టి హాలివుడ్ పైననే అని నేను గతంలోనే చెప్పాను.. నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుంది . నెట్ ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు మా పూర్తి సహకారం ఉంటుంది .. ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం .. మీ విస్తరణకు పెద్ద ఆఫీస్ నిర్మాణానికి కావాల్సిన భూమి ఫ్యూచర్ సిటీ లో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం..

## విద్యార్థుల వసతులపై ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం




-కనీస వసతులు లేని టీజీటీడబ్ల్యూయుఆర్జెసి గర్ల్స్ హాస్టల్

-ఫ్యాన్లు లేవు..అపరిశుభ్రంగా త్రాగునీరు

-కష్టాలను ఎదుర్కొంటున్న విద్యార్థులు

-పర్యవేక్షించని అధికారులు

6 పేజీలో...

# కుదభక్షపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మర్రిగూడ మార్చి 12 విజన్ ఆంధ్ర మర్రిగూడ మండలం కుదభక్షపల్లి గ్రామంలో బేతేల్ గాస్పల్ చర్చ్ మరియు స్ట్రాంగ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్ట్రాంగ్ ఫ్యామిలీ డైరెక్టర్ క్రిష్ అక్క, సోనీ బూడిద జ్యోతి, మాజీ ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ, వార్డ్ మెంబర్ ఊరుపక్క రజిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన క్రిష్ అక్క మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలని, కుటుంబాన్ని సమర్థంగా ముందుకు నడిపించే శక్తి మహిళలదేనని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ మహారాణులలా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమం మహిళల్లో అవగాహన పెంచుతూ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ కార్యక్రమం తమకు ప్రేరణగా నిలిచిందని తెలిపారు.

# గొంగ్లూర్‌లో సర్పంచ్ విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



చౌటకూర్ మార్చి 12 ( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండలం పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ ప్యాడ్స్ ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ సర్పంచి, విద్యార్థులకు ఎలాంటివి ఇబ్బందులు ఉన్నా తాను ఉన్నానని, తన కూతుర్లతో సమానంగా చూసుకుంటానని, ఇలాంటి సమస్యలు రాకుండా అన్నింటికీ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, చాకలి నర్సింహులు,కారోబార్ క్రిష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిటి నాగ గౌడ్, విద్యార్థితో తదితరులు పాల్గొన్నారు.

# ముంబాయిలో తెలుగు సంస్కృతిని విస్తరిస్తున్న ఎఫ్-టామ్ కార్యక్రమాలు

## - గంజి జగన్ బాబు, కంటె అశోక్ సేవలు ప్రశంసనీయం

విజన్ ఆంధ్ర ముస్తాబాద్ : మహారాష్ట్రలో తెలుగు సంస్కృతి, సాహిత్యం, ఆధ్యాత్మిక విలువలను విస్తరించడంలో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర (ఎఫ్-టామ్) కీలక పాత్ర పోషిస్తోందని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు, కవి రచయిత నాగెల్ల దేవానంద్ తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా తెలుగు సమాజానికి సేవలందిస్తూ నిరంతరం వివిధ సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎఫ్-టామ్ నాయకత్వాన్ని ఆయన అభినందించారు.మహారాష్ట్ర తెలుగు మంచ్ (ఎంటిఎం), వారది, మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ (ఎంటిఎస్ఏ) వంటి వేదికల ద్వారా సగటున నెలకు రెండు పెద్ద కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగువారి ఘనతను చాటుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 2014లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముంబాయి మరియు పరిసర జిల్లాల్లో పెద్ద స్థాయిలో స్పందన పొందినట్లు తెలిపారు.వారది వేదిక ద్వారా ముంబాయి తెలుగు ప్రజలు ఇతర రాష్ట్రాల తెలుగు ప్రజలతో అనుబంధాన్ని పెంచుకునేలా వంతెనలా పనిచేసిందని ఆయన చెప్పారు. అలాగే ముంబాయిలోని అనేక మంది సాంస్కృతిక కళాకారులను వెలుగులోకి తీసుకురావడంలో కూడా ఈ సంస్థల పాత్ర విశేషమని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల పరంగా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన త్రిదండి చిన్న జీయర్ స్వామి గారిని 2022లో ముంబాయికి ఆహ్వానించి తెలుగు ప్రజలకు ప్రవచనాలు అందించినట్లు తెలిపారు. అలాగే ప్రముఖ కవి, రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారిని ఆహ్వానించి కవిసమ్మేళనాలు నిర్వహించడం ద్వారా ముంబాయి తెలుగు కవులను ఒక వేదికపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వక్త గరికపాటి నరసింహారావు గారి ప్రవచనాలను 2024 నుంచి 2025 వరకు ముంబాయి చెంబూర్, పోవాయ్, ఐరోలీ, ఖార్ఘర్, భీవండి, సోలాపూర్ ప్రాంతాల్లో మొత్తం ఏడు




కార్యక్రమాలుగా ఘనంగా నిర్వహించిన ఘనత కూడా ఎఫ్-టామ్‌కు దక్కిందని తెలిపారు.

ఇక ఈ నెల మార్చి 14, 15 తేదీలలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి అమూల్యమైన ఆధ్యాత్మిక ప్రవచనాలను కూడా ఎఫ్-టామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రతి కార్యక్రమానికి 500 నుంచి 1000 మందికి పైగా హాజరవుతుండడం, ఎయిర్ కండిషన్ హాల్స్‌లో సదస్సులు నిర్వహించడం, పాల్గొనే వారికి టీ, టిఫిన్ వంటి సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలు ఈ సంస్థ పనితీరుకు నిదర్శనమని అన్నారు. దాతలు కూడా ఉత్సాహంగా సహకరిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు.మహారాష్ట్రలో తెలుగువారి ప్రతిష్టను నిలబెట్టేలా కృషి చేస్తున్న గంజి జగన్ బాబు, కంటె అశోక్ మరియు ఎఫ్-టామ్, మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులను నాగెల్ల దేవానంద్ అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కాతకు వచ్చిన మామిడి తోటను మింగేసిన మంటలు

## డ్రిప్ పైపులతో పాటు కాలిన మామిడి చెట్లు

మర్పల్లి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రానికి చెందిన రైతు ఎక్కెల్లి అమృతమ్మకు చెందిన మామిడి తోట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 88లో మూడు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న మామిడి తోటలో బుధవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కొన్ని మామిడి చెట్లు, డ్రిప్ పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది. ఎక్కెల్లి అమృతమ్మ గత కొన్ని సంవత్సరాలుగా మూడు ఎకరాల్లో మామిడి తోటను ఎంతో శ్రమతో పెంచుకుంటూ సాగు చేస్తున్నారు. ఈ ఏడాది చెట్లు కాతకు వచ్చి మంచి దిగుబడి వచ్చే అవకాశాలు కనిపిస్తున్న సమయంలోనే అనుకోని విధంగా మంటలు చెలరేగి తోటను మింగేశాయి. మంటలు వ్యాపించి తోటలోని అనేక మామిడి చెట్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు చెట్లకు ఏర్పాటు చేసిన డ్రిప్ సిస్టమ్ పైపులు, ఇతర సాగు సామగ్రి కూడా పూర్తిగా దగ్ధమయ్యాయి. కష్టపడి పెంచుకున్న తోట క్షణాల్లో బూడిద కావడంతో రైతు అమృతమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనతో కుటుంబానికి భారీ ఆర్థిక నష్టం కలిగింది.



ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన ప్యాడ్‌ల పంపిణీ కార్యక్రమం

## మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందిస్తా

## రామేశ్వర్ అన్న యువసేన అధ్యక్షుడు: బక్క మహిపాల్

మర్పల్లి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు కీలకమని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని రామేశ్వర్ అన్న యువసేన అధ్యక్షుడు బక్క మహిపాల్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో గురువారం పదో తరగతి విద్యార్థులకు రామేశ్వర్ అన్న యువసేన అధ్యక్షుడు బక్క మహిపాల్,కాంగ్రెస్ నాయకులు సుభాష్ యాదవ్, ఉపసర్పంచ్ కొప్పుల ప్రభు, స్థానిక నాయకులతో కలిసి విద్యార్థులకుపరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సందర్భంగా బక్క మహిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే విద్య ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు హాజరయ్యే సమయంలో అవసరమైన పరీక్ష ప్యాడ్‌లు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఉ



ద్దేశంతో వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

అలాగే ఈ ఏడాది జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. పరీక్షల్లో (ఏ) గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు రూ. 2500, (బి) గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి రూ. 1000 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాల, గ్రామం, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు యాదవ్, , 6వ వార్డు సభ్యుడు గోపాల్ నాయక్, 10వ వార్డు సభ్యుడు పసుల మారుతి, 9వ వార్డు సభ్యుడు పోలాస్ భరత్ కుమార్, యువ నాయకులు పబ్బే వసంత్ కుమార్, జైపాల్, కోహిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 12 : టిఆర్ఎస్ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన బానోతు హరిప్రియ నాయక్ చేతుల మీదుగా కార్యాలయం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, మాజీ ఎంపీటీసీలు అప్పారావు, బాలకృష్ణ, ఉద్యమకారులు తేజావత్ రవి, కుమ్మరి కిరణ్ కుమార్, లాలు నాయక్ పాల్గొన్నారు. అలాగే మహిళా మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, యూత్ మండల అధ్యక్షుడు బర్మావతి శివకృష్ణ, ఉప్పల శ్రీనివాస్, శంకర్, బానోతు కిషన్ నాయక్ తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా సర్పంచులు రామా నాయక్, నాకా నాయక్, లక్ష్మణ్ నాయక్, నరేష్ నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## చౌటకూర్‌లో విద్యుత్ స్తంభాల మంజూరు కోరుకున్న సర్పంచ్

చౌటకూర్ మార్చి 11( విజన్ ఆంధ్ర) :- మండల కేంద్రంలోని చౌటకూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని స్థానిక సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి కోరారు. ట్రాన్స్‌కో మండల ఏఈఈ సాయి రాఘవకు పంచాయతీ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో తీగలు కిందకు వేలాడుతున్నాయని వారు పేర్కొన్నారు. దీని కారణంగా ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని, 20 విద్యుత్ స్తంభాలు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, కుమార్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కాటం వెంకన్న పుట్టినరోజు వేడుకలు

**-ఎమ్మెల్యే వేములను కలిసిన కాటం వెంకన్న**



చిట్యాల మార్చ్ 12 ( విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న పుట్టినరోజు సందర్భంగా గురువారం నాడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కాటం వెంకన్నకు కేక్ తినిపించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ ఆలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు,చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్,బొంగోని చెరువు సర్పంచ్ కట్టా ఆశయ్యా, వార్డు సభ్యులు కుర్రు యాదయ్య, సాగర్ల నాగరాజు,అరగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓ.సి. ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్స్

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 12 : సింగరేణి సంస్థకు చెందిన కార్పొరేట్ ఉన్నతాధికారులు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, జి.యం (సి.పి.పి) ఏ. మనోహర్, జి.యం (క్వాలిటీ) ఏ. రవి కుమార్ గురువారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారు కే.ఓ.సి. వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను, భద్రతా చర్యలు, యంత్రాల పనితీరు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పనులను నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని అలాగే జి.యం శ్రీ వి.కృష్ణయ్య కి తెలియజేసినారు. అంతేకాక బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు. తరువాత డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు



తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు, కే.ఓ.సి మేనేజర్, శ్రీనివాస రావు, క్వాలిటీ మేనేజర్ రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు మరియు ఉద్యుగులు పాల్గొన్నారు.

# పాడి పశువులతో కుటుంబ ఆర్థిక ఎదుగుదల...

## సర్పంచ్ లావణ్య శ్రీనివాస్..

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు ఆర్థికంగా ఎదగవచ్చునని గ్రామ సర్పంచ్ చింతల లావణ్య శ్రీనివాస్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట మండల చింతల పల్లె గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ ముఖ్య అతిధి హాజరై పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు ఆరోగ్యముతో పాటు ఆర్థిక ఎదుగుదల పొందవచ్చునని ప్రతి ఇంటికి పాడి పశువు ఎంతో మేలు చేస్తుందని, పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు ఆర్థికంగా ఎదగవచ్చునని సూచించారు. ఇంటికి ఒక పాడి పశువు తప్పక ఉండే విధంగా గ్రామ ప్రజలు రైతులు పశువుల పెంపకం చేయాలని, గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి 163 పశువులకు గాలికుంటు నివారణ



టీకాలు చేసినట్లు తెలిపారు. ఉచిత పశు వైద్య శిబిరాలను పశువుల పెంపముపుదారులు సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి రణధీర్ రెడ్డి, పశు వైద్యాధికారి వీ మాధవరావు సిబ్బంది పాడి పశువుల పెంపకం దారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంట 'సన్న' బియ్యం పండుగ!

**- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు.. కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధి**

**-మూడు పూటలా కడుపునిండా తింటున్న పేదలు**

**-గత ప్రభుత్వ హయాంలో కొత్త కార్డుల కోసం పడిగాపులు**

**- పెళ్లై, పిల్లలు పుట్టినా పట్టించుకోని నాటి పాలకులు**

**- మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

మర్పల్లి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర):కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలోని పేదలకు మహర్దశ పట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు, నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుండటంతో పేద ప్రజలు మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తున్నారు. అదేవిధంగా అర్హులైన అందరికీ ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ అందిస్తుందని, రైతులకు రుణమాఫీ చేసి రైతుల కష్టాలను తొలగించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పాటుపడుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వసియనీయత బలంగా పెరిగిందని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో రేషన్ బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డ సామాన్యులకు, సన్న బియ్యం పంపిణీతో పండుగ వాతావరణం నెలకొంది.



గత ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డుల ఊసే లేదని ప్రజలు మండిపడుతున్నారు. యువతకు పెళ్లిళ్లై, పిల్లలు పుట్టి కుటుంబాలు పెరిగినా.. గత పాలకులు కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని వారు గుర్తు చేసుకుంటున్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి, పారదర్శకంగా అర్హులందరికీ కార్డులు అందజేసి తమ నిబద్ధతను నిరూపించుకుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మర్పల్లి మండలంలో అత్యధిక నిధులు కేటాయించి ఆదర్శ మండలం గా తీర్చిదిద్దేందుకు ఎనలేని కృషి చేయడంతో కాంగ్రెస్ పార్టీ మండలంలో ఎదురులేని శక్తిగా మారుతుంది. సన్న బియ్యం పథకంతో తమ ఆరోగ్య, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మూగ జీవాలకు గాలి కుంటు నిర్మూలన టీకాలు వేయించాలి: డా జివి రమేష్



చిట్యాల మార్చ్ 12 (విజన్ ఆంధ్ర) ; మూగ జీవాలకు గాలి కుంటు నిర్మూలన టీకాలు వేయించాలని పశు వైద్య పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా జి.వి రమేష్ అన్నారు. చిట్యాల మండలం లో పశువులకు ఉచిత గాలి కొట్టు నిరోధక టీకాల కార్యక్రమాన్ని గురువారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి వాక్సినేషన్ ప్రక్రియను రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా బి అభినవ్,డా అమరేందర్,వీఎల్ఓ పి శ్రీనివాస్,ఎల్ ఎస్ ఏ మల్లారెడ్డి,గోపాలమిత్ర సత్యనారాయణ,వెంకన్న పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం:సర్పంచ్ మిర్యాల వెంకటేశం



చిట్యాల మార్చ్12(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం ఆధ్వర్యంలో మాంసం దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ చికెన్ మటన్ దుకాణాల వద్ద వ్యర్థపదార్థముల పరిశుభ్రత గురించి అలాగే పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించాలని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. దుకాణదారుల యజమానులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల మహేందర్, కారోబార్ముషం శ్రీనివాస్ దుకాణదారుల యజమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

చేవెళ్ల,మార్చి 12 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో గురువారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అగ్నిని ఎలా నియంత్రించాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహా, శివకుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి



చేవెళ్ల,మార్చి 12 (విజన్ ఆంధ్ర): పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు చేపడుతున్న టీకా కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డు, చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని గేదెలు, ఎద్దులు, దూడలు తదితర పశువులకు టీకాలు వేసి వాటి ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలూర్ పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గాలి కుంటు వ్యాధి పశువుల్లో వేగంగా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో నోరు, పాదాలు, కాళ్ల భాగాల్లో గాయాలు ఏర్పడి జ్వరం, ఆహారం తీసుకోకపోవడం, నడవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఈ కారణంగా పశువుల పాల ఉత్పత్తి తగ్గడంతో పాటు రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని వివరించారు. పశువుల్లో ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం నిర్దిష్ట కాలాల్లో టీకాలు వేయించడం చాలా అవసరమని ఆయన సూచించారు. గ్రామాల్లో పశుపోషణపై ఆధారపడే రైతులు ఎక్కువగా ఉన్నందున ప్రతి పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కోరారు. అలాగే పశువుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలూర్ పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి, పశువైద్య సిబ్బంది వెంకటయ్య, శ్రీనివాస్, సీహెచ్ శ్రీధర్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరచాలి

- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన బిఆర్ఎస్ నాయకుడు ఊరడి రాంప్రసాద్
- పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



చేవెళ్ల,మార్చి 12 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని బిఆర్ఎస్ చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ అన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు, తదితర స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. విద్యార్థుల కోసం ముందుకు వచ్చి సహాయం చేసిన రాంప్రసాద్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణ, ప్రకాశ్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బురుజు వద్ద కాకుండా మేదర సంఘానికి వేరే చోట ఐదు గంటల స్థలం కేటాయించాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 12 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో మేదర సంఘానికి ఐదు గంటల భూమి కేటాయించాలని అఖిలపక్ష పార్టీ నాయకులు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో శివాజీ నగర్ లో ఉన్న బురుజు స్థలంలో మేదర సంఘం సోదరులకు కమిటీ హాల్ నిర్మించుకునేందుకు 40 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.మేదర సంఘం బురుజు దగ్గర నిర్మిస్తే అక్కడ కమిటీ హాల్ కట్టుకున్న చాలా ఇరుకుగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు.అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంకు సంబంధించి మైసమ్మ తల్లి ఆ బురుజు వద్ద ఉంటుందని,గ్రామ పంచాయతీ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు ఊరు చల్లగా ఉండటానికి కారణం మైసమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. ఇక్కడ సమస్యను అర్థం చేసుకోవాలని,బురుజు పక్కకు మేదర సంఘం భవనం నిర్మిస్తే అక్కడ ప్రతి దసరాకు ఊరు బాగుండాలని జంతుబలి కార్యక్రమం ఉంటుందని,భవనం నిర్మిస్తే అక్కడ స్థలం ఉండదన్నారు.స్థానిక మంత్రి హుస్నాబాద్ పట్టణం బాగుండాలని కోరుకుంటే, వెంటనే ఐదు గంటల భూమి మేదర సంఘానికి హుస్నాబాద్ పట్టణ పరిధిలో వేరే చోట చూపించి అక్కడ నిర్మించుకునే విధంగా కృషి చేయాలని అఖిలపక్ష పార్టీలు విజ్ఞప్తి చేశారు.పట్టణ అభివృద్ధికై పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా నాయకులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలేని శంకర్ రెడ్డి, బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతు సంఘం నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు పాల్గొన్నారు. హుస్నాబాద్ కు ఉన్న సంప్రదాయాలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే అన్ని పార్టీలతో కలుపుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయడానికి సిద్ధమని హెచ్చరించారు.

## బదనకల్ గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో గురువారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధుల నుండి రక్షణ కల్పించారు.ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ నికిల్ మాట్లాడుతూ గాలికుంటు వంటి అంటువ్యాధులు పశువులకు తీవ్ర నష్టం కలిగించే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయడం చాలా అవసరమని తెలిపారు. రైతులు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, వార్డు సభ్యులు సౌమ్య, సురేష్ గౌడ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని పలువురు రైతులు కూడా తమ పశువులను తీసుకువచ్చి టీకాలు వేయించుకున్నారు. అధికారులు ఇటువంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించడం ద్వారా పశుసంరక్షణకు పెద్ద ఎత్తున సహాయం అందుతుందని తెలిపారు.



## సర్పంచ్ బాబురావు భౌతిక కాయానికి నివాళులు

### కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే

కారేపల్లి,మార్చ్ 13(విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోవడం బాధాకరమని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.పాత కమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు గుండెపోటుతో మృతి చెందగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్,రాష్ట మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లు గురువారం భౌతికాయానికి నివాళులర్పించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాబురావు మృతి పార్టీకి తీరని లోటు అని,గ్రామ అభివృద్ధిలో చురుకుగా పనిచేసే బాబురావు అకాలమృతి గ్రామంలో దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ పగడాల మంజుల,దేవ్లా నాయక్,నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య,రామ్మూర్తి నాయక్,శ్రీను నాయక్,మల్లెల నాగేశ్వరరావు,అజ్మీర వీరన్న,సర్పంచులు తదితరులు ఉన్నారు.

## గురు మందిర వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఆహ్వానం



చేవెళ్ల,మార్చి 12 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండలంలోని గొల్లగూడ గ్రామంలో ఈ నెల 22 నుంచి నిర్వహించనున్న శ్రీ సాందీప అచల ఋషి పరిపూర్ణ గురు మందిర 52వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు రావాలని ఎమ్మెల్యే కాలె యాదయ్యను గురు మందిర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. గురువారం ఉదయం చించల్‌పేట్‌లోని ఆయన నివాసంలో గురు మందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం, నిర్వాహకులు నాగుల శంకర్ గురుప్రసాద్, గొల్లగూడ సర్పంచ్ చెవుల నిర్మల నర్సింలు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా జరగనున్న పూజా కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ కార్యక్రమానికి హాజరై ఆశీర్వాదాలు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఆహ్వానం స్వీకరించిన ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### లారీపై పడవ తగిలి బైక్ ప్రయాణికుడి దుర్మరణం

గరిడేపల్లి: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. గరిడేపల్లి ఎస్ఐ చెలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రి నుండి పడవను లోడ్ చేసుకొని సుంకేసుల డ్యామ్ వద్దకు వెళ్తున్న లారీ (ఆ్రా39ఐజ3979), గరిడేపల్లిలోని గుండాలమ్మ మిట్ట గుడి వద్దకు రాగానే ప్రమాదానికి గురైంది.
లారీ డ్రైవర్ కాపా శ్రీనివాస్ (62, నివాసం: కొండపల్లి, విజయవాడ) వాహనాన్ని నడుపుతుండగా, లారీలోని పడవ రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్‌కు బలంగా తగిలింది. ఈ క్రమంలో రోడ్డుకు అవతలి వైపు నుంచి బైక్ (టూ29జీ3851) పై వెళ్తున్న మాలవత్ లక్ష్మా (తండ్రి: గోప్యా, నివాసం: బెట్టా తండా, పాలకవీడు మండలం) పై ఆ పడవ పడింది.

**చికిత్స పొందుతూ మృతి**

ఈ ప్రమాదంలో లక్ష్మా తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి బాధితుడిని హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గాయాలు తీవ్రంగా ఉ ఒడటంతో చికిత్స పొందుతూ లక్ష్మా మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల వసతులపై ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం

### -కనీస వసతులు లేని టీజీటీడబ్ల్యూయుఆర్జెసి గర్ల్స్ హాస్టల్

### -ఫ్యాన్లు లేవు..అపరిశుభ్రంగా త్రాగునీరు

### -కష్టాలను ఎదుర్కొంటున్న విద్యార్థులు

### -పర్యవేక్షించని అధికారులు



వాజేడు,మార్చి12(విజన్ ఆంధ్ర): పేదరికంలో పుట్టి, చదువుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే ఆశయంతో తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్ లో ఉంటూ పిల్లలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం హాస్టళ్లలో వసతులు, విద్యార్థుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెడుతుంటే.. వాజేడు మండలంలో ఉన్న టిజిటిడబ్ల్యూయుఆర్జెసి గర్ల్స్ వెంకటాపురం ఎట్ వాజేడు హాస్టల్ ప్రిన్సిపల్, సిబ్బంది తీరు.. దేవుడు వరమిచ్చిన.. పూజారి కరుణించట్లేదు.. అన్న సామెతగా ఉంది. ఈ హాస్టల్ లో 5వ తరగతి నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు ఉంది. ఇక్కడ సుమారు 235మంది విద్యార్థులు చదువుతున్నారు. గత రెండు నెలలుగా హాస్టల్ లోని కొన్ని గదులలో ఫ్యాన్లు, లైట్లు పనిచేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఓ ఎలక్ట్రీషియన్ ను హాస్టల్ కు పంపించారు. అతను అన్ని చెక్ చేసి కొన్ని ఎలక్ట్రికల్ సామాన్లు కొనాల్సి ఉంటదని ప్రిన్సిపల్ కు తెలపగా నిన్ను ఎవరైతే పంపించారో వారిని డబ్బులు అడగమని ప్రిన్సిపాల్ చెప్పడం గమనార్హం. విద్యార్థులు ఫ్యాన్లు లేక ఎండాకాలం ఉడకపోతలో పడుకుంటూ దోమలతో సాహసం చేస్తూ రోగాల బారిన పడుతున్నారు. కనీసం గదులలో చదువుకోడానికి రాత్రిపూట లైట్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మెనూ ప్రకారం కూడా భోజనం పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రిన్సిపల్ కొండంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందని ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన త్రాగునీరు అందించాల్సింది పోయి ప్లాస్టిక్ రంబుకు గుడ్డ కట్టి అపరిశుభ్రమైన నీటిని విద్యార్థులకు అందించడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా హాస్టల్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రావుల శేషగిరి

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు కృతజ్ఞతలు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహా పార్టీ పెద్దల మద్దతుతో బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తానని హామీ



కుత్బుల్లాపూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన ఈ కీలక బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ మద్దతు ఇస్తున్న పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చురుకుగా స్పందిస్తూ, మున్సిపల్ పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేలా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన లక్ష్యమని, నాయకత్వం ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేసేలా తన శక్తి మేరకు పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ విభాగంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరింపజేయడానికి చర్యలు చేపడతానని రావుల శేషగిరి వెల్లడించారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

### - అన్ని ఏర్పాట్లను పూర్తి చేసాం : ఎంఈఓ జయరాజు



కారేపల్లి,మార్చి 13 (విజన్ ఆంధ్ర) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లోమొత్తం 3 పరీక్ష కేంద్రాలలో 610 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అన్నారు.గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..ఇప్పటికే పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది,కారేపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో 210 మంది, కోమట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రతి సెంటర్కు ఒక చీఫ్ సూపరింటెండెంట్,డిఓ,9మంది ఇన్విజిలేటర్లు పరీక్ష నిర్వహణ విధులలో ఉంటారని,అదేవిధంగ మూడు సిట్టింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన,నెట్లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కలిగి ఉన్న అనుమతి ఇస్తామన్నారు.ప్రతి సెంటర్లో మొబైల్ క్లాక్ రూమ్ ఏర్పాటు చేశామని పరీక్ష నిర్వహణ సిబ్బంది, విద్యార్థులు సెల్ ఫోన్లు,ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులను అక్కడ భద్ర పరుచుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయనీ,పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలన్నారు.ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు.దీంతోపాటు విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని రకాల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.దూర ప్రాంతం నుండి పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థుల కొరకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సంబంధిత అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని మండల విద్యాశా అధికారి కోరారు.

## బుజ్జి పంతుళ్ల సందడి.. అన్నారం పాఠశాలలో అదిరిన 'స్వపరిపాలన'!



పెన్ పహాడ్, మార్చి 12( విజన్ ఆంధ్ర ) : మండలంలోని అన్నారం ఎన్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఒక రోజు ముందే విద్యాశాఖ కార్యాలయాన్ని తలపించింది. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి చేసిన హంగామా అంతా ఇంతా కాదు. డీఈవో గా ఎండి జానీ పాషా, ఎంఈఓ గా ఎం. చందు తమదైన శైలిలో సమీక్షలు నిర్వహించగా, ప్రధానోపాధ్యాయురాలిగా ఎం. రిషిక పాఠశాల బాధ్యతలు చక్కబెట్టారు. ఉపాధ్యాయులుగా వి. రిషిక, ఎస్. కళ్యాణి, ఎన్. వేద్య, వి. కోమలి, పి. మోక్షశ్రీ, ఎన్. బిందు, ఎ. దీపిక, ఎస్. కీర్తనలు క్లాసు రూముల్లో పాఠాలు బోధిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని హెచ్ఎం ఆర్. కృష్ణయ్య, ఉపాధ్యాయులు జి. అంజయ్య కొనియాడారు.

## హుస్నాబాద్ లో నిర్మిస్తున్న సీసీ రోడ్లలో నాణ్యమైన ఇసుక వాడాలి

### బీజేపీ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కావ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు నాణ్యమైన ఇసుక వాడకుండా ఇష్టానుసారంగా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల అండదండలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం నాసిరకముగా ఇసుక వాడుతూ సీసీ రోడ్లు చేపడుతున్నారని హుస్నాబాద్ డివిజన్ కిసాన్ సంఘ్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , హుస్నాబాద్ నడి ఒడ్డున శివాజీ నగర్ లో రైతు బజారు ముందు నాణ్యత లేనటువంటి ఇసుకతో సిమెంట్ రోడ్ల పని చేస్తుంటే ఇంజనీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. హుస్నాబాద్ మున్సిపల్ ఇంజనీరింగ్ యొక్క పరిస్థితి అవినీతి కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ ఇష్టానుసారంగా చేసిన పట్టించుకోవడం లేదన్నారు.సీసీ రోడ్లు ఇష్టానుసానంగా నాసిరకం పనులు నిర్మాణం చేస్తుంటే పనుల వద్ద అధికారులు ఎవరూ ఉండడం లేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన ఇసుక వాడాలని నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు.



## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

విజన్ ఆంధ్ర మార్చి 12 రాయికల్ : రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది. ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉప అధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, వాసం లింబద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో వంట గ్యాస్‌కి ఎలాంటి ఇబ్బంది లేదు

### వాయుపుత్ర గ్యాస్ ఏజెన్సీ డీలర్ వెంకటరెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో వంటా గ్యాస్ కి ఎలాంటి ఇబ్బందులు లేవని వంట గ్యాస్ నిల్వ ఉన్నదని ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని వాయుపుత్ర గ్యాస్ ఏజెన్సీ డీలర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రోజుకి బుకింగ్ రెండు లక్షలు గ్యాస్ కొరకు బుక్ చేసుకునేవారని అనవసరపు పూకార్లతో 11 లక్షలు మంది పైగా ఒకేసారి బుక్ చేయడంతో సర్వర్ పఇబ్బందితో సిస్టంలో సమస్యలు తలెత్తాయని దాంతో గ్యాస్ బుకింగ్ కావడం లేదని హుస్నాబాద్ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా సమస్య తలెత్తిందని, అంతేగాని గ్యాస్ కొరత లేదనీది వాస్తవం కాదన్నారు. ప్రజలు ఎవరు అందలోన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొన్ని రోజులుగా పశ్చిమ ఆసియా దేశాలలో యుద్ధాలు జరుగుతున్న సందర్భంగా గ్యాస్ కొరత నివారించడానికి భారత రాష్ట్ర ప్రభుత్వాలు అత్యుత్తమ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కమర్షియల్ పరిశ్రమలకు కాకుండా వంట గ్యాస్ కే వాడాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.గ్యాస్ కొరకు అందరూ ఒకేసారి బుక్ చేయడంతో బుకింగ్ ఇబ్బందులు తలెత్తాయని అంతేగాని దేశంలోనే కాకుండా హుస్నాబాద్ ప్రాంతంలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని నిల్వలు ఉన్నాయని ఎవరు ప్రజలు అందోలోన చెందాల్సిన అవసరం లేన్నారు.ప్రజలు అర్థం చేసుకొని గ్యాస్ కొరకు తొందరపడవద్దని అందరికీ అందుబాటులో గ్యాస్ అందిస్తున్నామని అన్నారు.



## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా "ఈద్ కా తోఫా" పంపిణీ

### రంజాన్ పర్వదినం సందర్భంగా అర్హులైన ముస్లిం కుటుంబాలకు కానుకలు అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్‌లో ఉన్న మసీదు ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, మసీదుల ద్వారా ఎంపికైన అర్హులైన ముస్లిం కుటుంబాలకు "ఈద్ కా తోఫా" కానుకలను పంపిణీ చేశారు. ఈ కానుకలలో దుస్తులు , ఇతర నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక



అని తెలిపారు. పేద, అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న "ఈద్ కా తోఫా" పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, మహమ్మద్ నబి, వాసు, మెడ శ్రీను, రమేష్, నారాయణ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, రఫియా బేగం, బికాంషా, సురేందర్ రెడ్డి, అరవింద్, రవీందర్, తులసీదాస్, ఆది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఏ.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ జోన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**- 24 డివిజన్లలో పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులపై వినతిపత్రాలు సమర్పణ**

**- త్వరిత పరిష్కారానికి కమిషనర్ హామీ**

కుత్బుల్లాపూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల వేగవంతానికి సంబంధించి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ గురువారం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని 24 డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, అలాగే అత్యవసరంగా చేపట్టవలసిన కొత్త పనులపై పలు వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ పింకేష్ కుమార్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చొరవ చూపి త్వరితగతిన పనులు పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,



మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మున్సిపల్ అధికారులు, అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎమ్ కప్ కబడ్డిలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి

### హుస్నాబాద్ విద్యార్థికి రావడంపై పలువురి హర్షం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జరిగిన సిఎమ్ కప్ క్రీడాపోటిలలో భాగంగా మొదటగా కబడ్డి ఆటలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి మండల విభాగంలో మొదటి స్థానం తదుపరి జిల్లాస్థాయిలో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయిలో బంగారుపతకం సాధించిన ఎమ్.రిషి కుమార్ ను శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ విద్య సిబ్బంది అభినందనించారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులను ఆటలో కూడా రాణించే విధంగా పాఠశాల ప్రోత్సాహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.రాము సిద్దిపేట జోన్ ఏజిఎమ్ మధుసూదన్ కో-ఆర్డినేటర్ రాంబాబు, డీన్ ,క్రీడోపాధ్యాయులు మరియు పాఠశాలబృందం అభినందించారు.

## ఉద్యోగం రాలేదని నిరాశతో యువకుడు ఆత్మహత్య

బెల్లంపల్లి, మార్చి 12 : కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగం రాక నిరాశతో ఒక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. దేవపూర్ ఎస్సై గంగాధర్ చెప్పిన వివరాల ప్రకారం లంబాడి తండా (డి) నివాసి అలిశెట్టి రాజయ్య కుమారుడు అలిశెట్టి హరీష్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో లుంగీతో దూలానికి ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి వద్ద లభించిన సూసైడ్ నోట్‌లో ప్రభుత్వ ఉద్యోగం రాక మానసిక ఒత్తిడికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు..

## కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సభను విజయవంతం చేయండ

బెల్లంపల్లి, మార్చి 12 విజన్ ఆంధ్ర : అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సందర్భంగా బెల్లంపల్లి కొత్త బస్టాండ్ సమీపంలోని ఎంసీపీఐయు అమరవీరుల స్థూపం వద్ద పార్టీ నాయకులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మార్చి 17న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రమేష్, తొగరి రాహుల్, కంపెల్లి రాధా, సబ్బని రాజశేఖర్, ఖమ్మం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మార్చి 12(విజన్ ఆంధ్ర) : అలంపూర్ నియోజకవర్గంలోని బీచుపల్లి సాగర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామానికి చెందిన అందె నరసింహా రెడ్డి కుమార్తె, ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామానికి చెందిన లంకల వేణుగోపాల్ రెడ్డి కుమారుడు ( అనిల్ కుమార్ రెడ్డి వేడ్స్ ప్రవళిక )ల వివాహానికి అలంపూర్ శాసనసభ్యులు విజయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్ ప్రసాద్

బూర్గంపాడు మండలం ప్రతినిధి మార్చి 12 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన బూర్గంపహాడ్ మండల తహసీల్దార్ ప్రసాద్.. నేరుగా రక్త పరీక్షల కేంద్రానికి వెళ్లి రికార్డులు పరిశీలించి, రోగుల యొక్క పరీక్షల వివరాలను ల్యాబ్ ఇంచార్ రాజును అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో వైద్య సేవల గురించి సూపర్డేంట్ డాక్టర్ ఎం. ముక్కంటేశ్వరావు ను అడిగి తెలుసుకొన్నారు. రోగుల వార్డును పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యం అందే విధానం పై వారిని అడిగి తెలుసుకన్నారు.అనంతరం ఆసుపత్రిలో న్యూఎ వ్యాక్సిన్ కేంద్రంని పరిశీలించారు. డాక్టర్ అమరేందర్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది కి పలు సూచనలు చేశారు.

## విజయసాయి పాఠశాలలో తల్లి తండ్రులకు వందనం...



బోధన్, మార్చి 12(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వారి తల్లిదండ్రుల దీవెనలతో హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని వారి యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే మా లక్ష్యమని ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్.కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల మత గురువులు విచ్చేసి విద్యార్థులను ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.శేషతల్ప సాయి, యోగా మాస్టారు బి.సాయిలు లు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు వారి తల్లిదండ్రులకు సముచితమైన స్థానాన్ని ఇవ్వాలన్నారు. విపరీతమైన పోకడలకు పోకుండా చదువు మీద దృష్టి పెట్టాలని, పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, సమాజంలో తల్లిదండ్రులకు ఒక ఉన్నతమైన స్థానాన్ని కల్పించాలని సూచించారు. చదువుకున్న పాఠశాలకు, జన్మనిచ్చిన ఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## చౌటకూర్ మండల ఆర్ఐ ప్రవీణ్ వివాదాస్పద వైఖరి

### ఇంటిమేషన్‌లు మాత్రమే ఎంపిక చేసిన ముగ్గురు జర్నలిస్టులకు!

చౌటకూర్ మార్చి 12( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) ప్రవీణ్ నిర్లక్ష్యం మరియు వివాదాస్పద వైఖరి స్థానిక జర్నలిస్టులలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంబంధిత విషయాల్లో మాత్రమే ఇంటిమేషన్‌లు ఇస్తూ, మిగిలిన అన్ని అధికారిక సమాచారాలను ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. “ఏమీ ఇచ్చే లేదు, మీరు ఏమి చేస్తారో చేయండి” అంటూ జర్నలిస్టులకు సవాలు విసురుతున్నారు.గతంలో పలుమార్లు ఇలాంటి ఇంటిమేషన్‌లు అందించినప్పటికీ, ఇప్పుడు పూర్తిగా ‘నీరుగారుతున్న’ ఆర్ఐ ప్రవీణ్ వైఖరి జర్నలిస్టులను కలవరపరుస్తోంది. మెయిన్ ముగ్గురు రిపోర్టర్లకు మాత్రమే ఇంటిమేషన్‌లు పొందడం కొనసాగుతోంది. మిగతా రిపోర్టర్లు ప్రశ్నించగానే, “ఇస్తే ఇస్తాం, లేకపోతే ఇవ్వము” అని స్పష్టంగా చెప్పి, వారి ప్రొఫెషనల్ హక్కులను ఉల్లంఘిస్తున్నారు.ఈ విషయాన్ని మండల తాసిల్దార్‌కు ఇంటిమేషన్ ఇచ్చినా, “మేము తెలుసుకుని మీకు తెలియజేస్తాం” అని ఆత్మకథన ఇంటిమేషన్ జారీ చేశారు. ఇలా వదిలిపెట్టితే, ఎంపికాత్మక ఇంటిమేషన్ వితరణ స్థానిక మీడియా సమాజంలో మరింత ఉద్రిక్తతను కలిగిస్తుందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### - సర్పంచ్ మీరాబాయి సాధసీవ్



గాదిగూడ,మార్చి 12(విజన్ ఆంధ్ర)పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లో పిహెచ్‌సి లాల్లో ఉచిత వైద్య శిభిరాలల్లో ప్రజలకు మేలు జరుగుతుందని గురువారం మండల కేంద్రంలోని ఝరి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ మీరాబాయి సాధశివ్ అన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ భాగ్యలక్ష్మి గైనకాలజీ,పీడియాట్రిక్స్,డా.వంశీ కృష్ణ, ఆప్తాల్మాలజీ,డాక్టర్ ఆదర్శ్ రెడ్డి,ఆర్థోపెడిక్స్,డాక్టర్ సుందర్ చైతన్య,సాధారణ ఔషధం,డాక్టర్ గజానంద్ లు పాల్గొని అనేక రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం వ్యాధులకు ఉచిత మందులు పంపిణి చేశారు.ఎక్కువ ఉన్నా వ్యాధులకు ఆదిలాబాద్ రిమ్స్ కు తరిలించారు.మారుమూల ప్రాంత సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనియమాన్నారు.వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని. దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చున్నారు.గిరిజన ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు.దీంతో వ్యాధులు ముదరడంతో త్రివ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భంలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు.గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు తప్పనిసరి అన్నారు.ఆరోగ్య విద్యావేత్త రవీందర్ రాథోడ్,సూపర్వాజర్ సంజయ్,లెఫ్టినెంట్ రవీందర్,పిహెచ్ విజయ్ లక్ష్మి,ఏఎన్ఎంలు రత్నాబాయి,శ్రీదేవి సులోచన,కల్పన,సురేఖా, మోహన్,వినోద్,ప్రకాష్,సిబ్బంది సూర్యభామ,సంగీత,సోనీ,పిఎమ్ జన్మన్ సిబ్బంది గంగాదేవి,జంగుబాయి,పంచాయతీ కార్యదర్శి సునీల్,ప్రజలు, వ్యాధులు,పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

బోధన్, మార్చి12 (విజన్ ఆంధ్ర) : ఈ నెల 14నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బోధన్, సాలూర మండలాలలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాధికారులు నాగయ్య, రాజ మంజూష లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో సాలూర మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్, బోధన్ మండలంలోని పెంట ఖుర్దూ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్, అమ్దాపూర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గవర్నమెంట్ ఉన్నత పాఠశాల జె.సి., గవర్నమెంట్ ఉన్నత పాఠశాల బి.టి. నగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయ మేరీ హై స్కూల్, వంశీ హై స్కూల్, విద్యా వికాస్ జూనియర్ కళాశాల, ఉషోదయ జూనియర్ కళాశాల, విజేత జూనియర్ కళాశాల, విజయసాయి ఉన్నత పాఠశాల, విజయసాయి జూనియర్ కళాశాల కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాలలో మొత్తం 3270 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు.



పరీక్షల నిర్వహణ కోసం 13 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 13 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, ముగ్గురు అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు, 160 మంది ఇన్విజిలేటర్లు నియమించబడినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షల రోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని వెళ్లి చూసుకోవాలని నాగయ్య సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

# జోర్దర్‌గ విద్యుత్ వారి పల్లె బాట



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) మార్చ్ 12:-నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పల్లె బాటలో భాగంగా బాల్కొండ సబ్ స్టేషన్ సిబ్బంది ప్రతి గురువారం గ్రామంలోని విద్యుత్తు పోల్స్ పరమత్తుల తో పాటు విద్యుత్ స్థంబాలకు విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరాపర చేయుట లో భాగంగా 16 వర్డ్ లో బాల్కొండ అసిస్టెంట్ ఇంజనీర్ కిషన్ నేత్రత్వంలో లైన్ వేన్స్ నరసయ్య,మల్లేష్,లక్ష్మమన్, నవీన్,సత్యం, సోమయ్య,రమేష్ తో పాటు వర్డ్ మెంబర్ తెడ్డు సందీప్ పాల్గొని విద్యుత్ పోల్స్ సరిదిద్దారు.

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ప్రతి గురువారం పల్లె బాటలో భాగంగా బాల్కొండ సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొనటం పట్ల నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మారవుతు నర్సింగ్ రావు, కార్యదర్శి సుతావే సంతోష్ కుమార్, డా,, పవన్ హర్షం వ్యక్తం చేశారు.

## గాంధీభవన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు...



శంకరపట్నం:(విజన్ ఆంధ్ర) : గాంధీభవన్ కు తరలి వెళ్ళిన శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ మాట్లాడారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పట్టణంలో గల గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా మానకొండూర్ఎ మ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఇటీవల నియామకము చేసి నియామక పత్రం అందజేయగా, గురువారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణకు మద్దతుగా గాంధీభవనకు వాహనాల్లో తరలి వెళ్లి, ఎమ్మెల్యే సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తామని బసవయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ సురేష్ కానుక

### గ్రామంలో ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నంగా రూ.5,016 అందజేత

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 12 : టేకులపల్లి మండలం మొక్కం పాడు సర్పంచ్ బానోత్ సురేష్ పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట ప్రకారం.. కీలక హామీ అయిన ఆడబిడ్డ పెళ్లి కానుకను శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన దారావత్ లక్ష్మణ్ --అరుణ గార్ల కూతురు నందిని (రేవతి )వివాహం గురువారం జరిగింది. తను అందుబాటులో లేకపోవడంతో వార్డ్ మెంబెర్స్ యువకులు పెళ్లికి హాజరై కానుకగా రూ. 5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొక్కంపాడు పంచాయతీ అకాల మరణం చెందిన మాలోత్ హాశీస్లీ, బీజ్జా అంజయ్యలకు కూడా ఎన్నికల హామీలో భాగంగా చరో 10,000 ఇవ్వడం జరిగింది అని గ్రామస్తులకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తానని,వారికి అందుబాటులో ఉంటూ హామీ ఇవ్వని పనులు కూడా చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్, గ్రామ యువకులు పాల్గొన్నారు

# గంజాయి,డ్రక్స్ పై ఈగల్ టీమ్ అవగాహన సదస్సు

**- భద్రాద్రి వారధిగా తరలుతున్న గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి**

**- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సులు.**

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 12 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గంజాయి,డ్రాక్స్ పై అవగాహన సదస్సును "స్టేట్ ఈగల్ టిమ్" వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం ఈగల్ టీమ్ డీఎస్పీ శివన్ నాయుడు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మత్తు పై అవగాహన కల్పించారు. ప్రధానంగా హైదరాబాద్ కు వస్తున్న గంజాయి పెద్ద మొత్తంలో భద్రాద్రి వారధి మీదుగా రకరకాల ఉపాయాలతో చెక్ పోస్టులు దాటి వస్తున్నాయి అని, సమాచారం తెలిసిన ప్రజా ప్రతినిధులు,యువత సమాచారం ఇస్తే లక్షల మంది జీవితాల భవిషత్ కు సహకారుకులు అవుతారు అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని కోరారు. గంజాయి, డ్రక్స్ వంటి మత్తు పదార్థాల పై ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక



తహసిల్దార్ ప్రసాద్, స్థానిక ా× మేడ ప్రసాద్,గ్రామ ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుసింహరాజు తో పాటు ఈగల్ టీం అధికారులు,ఫారెన్ట్ డిపార్ట్మెంట్ అధికారులు,అబ్కారీ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు, గ్రామ యువత, విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెటూరి బడి.. ప్రదర్శనలు అదిరి!

**-సింగారెడ్డి పాలెం పాఠశాలలో అంబరాన్నంటిన వేడుకలు**

పెన్ పహాడ్, మార్చి 12( విజన్ ఆంధ్ర) : పల్లెటూరి బడి.. ప్రైవేట్ పాఠశాలలకు సవాల్ విసిరేలా అదరగొట్టింది! ఎంపిపిఎస్ సింగారెడ్డి పాలెం పాఠశాలలో గురువారం నిర్వహించిన 'స్వపరిపాలన దినోత్సవం' మరియు 'వార్షికోత్సవ వేడుకలు' అంబరాన్ని అంటాయి. విద్యార్థుల సందడి, వారి అద్భుత ప్రదర్శనలు గ్రామస్తులను కట్టిపడేశాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి నకిరకంటి రవి మాట్లాడుతూ, "సింగారెడ్డి పాలెం పాఠశాల నిర్వహణ ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది" అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంతటి నాణ్యమైన విద్య, ఇలాంటి వేదికలు కల్పించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

అనంతరం మండల నోడల్ అధికారి వస్త్రం నాయక్ గారు మాట్లాడుతూ, పిల్లలు చేసిన నృత్యాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని, వారిలోని ఉత్సాహం చూస్తుంటే ముచ్చటేస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయ బృందం నల్ల శ్రీనివాస్, సరిత, శిగ మహేష్ పిల్లలను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా



కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రముఖులు పాల్గొని పాఠశాల ప్రగతిని చూసి మురిసిపోయారు.

చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో సింగారెడ్డి పాలెం గ్రామంలో కోలాహలం నెలకొంది.

# విద్యార్థినులకు చికిత్స

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 12 కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన విద్యార్థినులకు చికిత్స అందించడం జరిగింది.ముఖ్యంగా రక్తహీనతతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి చికిత్స సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పరీక్షల సమయంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు వైద్యాధికారి సూచించడం జరిగింది.

పిల్లలు ప్రతిరోజూ కనీసం 7--8 గంటలు చక్కని నిద్రపోవాలని , పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని, రోజంతా తగినంత నీరు తాగాలని, ఎక్కువసేపు చదివేటప్పుడు మధ్య మధ్యలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని, పరీక్షల గురించి ఎక్కువగా ఆందోళన పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. పిల్లలకు జ్వరం, తలనొప్పి లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది లేదా వైద్య అధికారిని సంప్రదించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే పరీక్షలను మంచిగా వ్రాసి అత్యుత్తమ ఫలితాలను సాధించగలరని, పరీక్షల సమయంలో కానీ మరియు జీవితంలో మరే సమయంలోనైనా మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి దాని నుండి బయటపడటానికి కావలసిన సూచనలు సలహాలు పొందడానికి 24 గంటలు పని చేసే టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి ఫోన్ చేసినట్లయితే చక్కటి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని దానిని ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు.అందరికీ ఎంతో ఉపయోగపడే ఈ హెల్ప్ లైన్ టెలి మానస్ నెంబర్ పై విద్యార్థులందరికీ ఉపాధ్యాయ సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు అనంతరం వంటశాలను మరియు స్టోర్ రూమ్ ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు సుచీ శుభ్రత పాటించడంలో రాజీ పడొద్దని వంట వారిని కోరారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణాధికారి దేవా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతు, ఆరోగ్య సిబ్బంది సులోచన చంద్రకళ ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## గూడూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన కోఆర్డినేటర్ చింత రమేష్

మార్చి 12 గురువారం (విజన్ ఆంధ్ర) గూడూరు మండలం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. డాక్టర్ వైద్య సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అన్ని భాగాలను తనిఖీ చేశారు ఆపరేషన్ థియేటర్ను ఓపి భాగాన్ని రోగుల వార్డును పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. రోగులు పెట్టే భోజనం పరిశీలించారు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రస్తావాలు పెరిగే విధంగా చుడాలి డాక్టర్లకు సూచించారు వైద్యానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు తీసుకుని హాస్పిటల్ కు రావాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చేవారితో మర్యాదగా ప్రవర్తించాలి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యం అందించాలని శానిటేషన్ పరిశుభ్రత వాటిపై అవగాహన కలిగించారు. ఆస్పత్రి ఆవరణలో చింత రమేష్ డాక్టర్ వీరన్న కలిసి మొక్కలు నాటారు.నాటిన మొక్కలు పెంచే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మణ్ నవత హెడ్ నర్సులు ఇంద్ర సుజయ మంజులరాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు...

## జగిత్యాల జిల్లాస్థాయి అస్మిత కేలో ఇండియా క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినిలు




విజన్ ఆంధ్ర మార్చి 12 రాయికల్ : కేంద్ర యువజనడక్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత కేలో ఇండియా జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు.ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము,జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. కాగా జిల్లా స్థాయి లో రాణించి పాఠశాల,గ్రామ కీర్తిని చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధులు, యువజన క్రీడాకారులు అభినందించారు

## శ్రీశైలానికి పాదయాత్ర భక్తులకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సీఐ టాటా బాబు

అలంపూర్ మార్చి 12(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లో ఉగాది సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి శ్రీశైలానికి పాదయాత్ర చేస్తొచ్చిన భక్తులకు గురుదత్త ఆంజి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ టాటా బాబు, ఎస్సై నాగశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. గత 26 సంవత్సరాలుగా ఈ గురుదత్త ఆంజి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- బ్యాంక్ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యేకు సంక్షేమ సంఘం సభ్యుల కృతజ్ఞతలు**



కుత్బుల్లాపూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. గురువారం జీడిమెట్ల డివిజన్ 132 పరిధిలోని బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, కాలనీలో జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షణతో పాటు భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అవసరమైన పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సభ్యులు సర్వేశ్వరరావు, జగదీశ్వరరావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చే చర్యలు...

**=గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్ వినియోగానికి చర్యలు**

**=సీఎస్ఆర్ కింద నగరపాలక సంస్థకు 550 ఎల్ఈడీ లైట్లు అందజేత.**

**=మేయర్ మహంకాళి స్వామి.**



గోదావరిఖని మార్చ్-12(విజన్ ఆంధ్ర) : రామగుండం నగరంలో తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా రీసైక్లింగ్ చేయడానికి ప్రజలు సహకరించాలని నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం శివాజీ నగర్ కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండ్లు, కూరగాయల వ్యర్థాలను కంపోస్ట్ మరియు బయోగ్యాస్‌గా మార్చే రీసైక్లింగ్ ప్రక్రియను ఆన్‌సైట్‌లో చేపట్టనున్నట్లు చెప్పారు.
ప్రతి ఇంటి, దుకాణంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. రోడ్లు, కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన స్వచ్ఛ మార్కెట్--స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు సహకరించాలని కోరారు. అనంతరం మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఇదిలా ఉండగా, ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నగర పాలక సంస్థకు 550 ఎల్ఈడీ వీధి దీపాలను అందజేసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో సంస్థ మరింత సహకరించాలని కోరారు. అధికారులు 70 వాట్ల లైట్లు 250, 45 వాట్ల లైట్లు 300 అందజేస్తున్నామని, మరో 15 రోజుల్లో అదనంగా 70 లైట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ యూనిట్ హెడ్ బాల సుబ్రహ్మణ్యం , ఎలెక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ సురేంద్ర బాబు , డి జి ఎం హెచ్ ఆర్ సోమ్ నాథ్ , సీనియర్ మేనేజర్ వెంకట్ రెడ్డి తో పాటు నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీ హరి , ఎ ఇ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# కూనూరు సంజయ్ దాస్ గౌడ్ భవిష్యత్ రాజకీయ దారి ఎటువైపు

**- ఉగాది తరువాత తన భవిష్యత్ రాజకీయలపై ప్రకటన చేసే అవకాశం**



చిట్యాల మార్చ్ 12(విజన్ ఆంధ్ర); తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ రాజకీయ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ భవిష్యత్ రాజకీయ దారి ఎటువైపు రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ నేతలు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దింతో అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరుతాడ లేక తెలంగాణ ఉద్యమం నుండి బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు కేటీఆర్,గుంటకండ్ల జగదీష్ రెడ్డి,తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడిగా ముఖ్య అనుచరుడి గా సంజయ్ దాస్ కు మంచి పేరు ఉంది దీంతో బిఆర్ఎస్ లో లేదా తెలంగాణ జాగృతిలో చేరుతానని ప్రజల్లో చర్చ నడుస్తుంది.ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీల నుండి ఆహ్వానాలు ఉన్నాయని సమాచారం. అయితే ప్రజా ప్రయోజనాలు,తెలంగాణ ఆత్మగౌరవం ప్రధానంగా ఉండే విధంగా తన రాజకీయ నిర్ణయం తీసుకుంటారని సంజయ్ దాస్ సన్నిహిత వర్గాల చెబుతున్నాయి.ఉగాది తర్వాత తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేశారు రాజకీయ కార్యాచరణపై సంజయ్ దాస్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తుంది.

## పుల్కల్‌లో మురికి కాలువలు, అండర్‌గ్రౌండ్ నాలాలతో గ్రామ అభివృద్ధి




చౌటకూర్ మార్చి 12( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండల కేంద్రంలోని గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ,ఉప గ్రామంలో మురికి కాలువలు, అండర్‌గ్రౌండ్ నాలాల నిర్మాణం జరుగుతోందని, ప్రతి వీధి, ప్రతి గల్లిలో దీపాల లాంటి ఇబ్బందులు లేకుండా మరింత అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.. సర్పంచ యాదగిరి, ఉప సర్పంచి శ్రీకాంత్ గౌడ్, మాట్లాడుతూ, వీధి, మూడో, నాలుగో వార్డుల్లో మురికి కాలువలు, అండర్‌గ్రౌండ్ నాలాలు నిర్మించాలని ప్లాన్ చేశామని, తనల వంతు సహకారంతో గ్రామంలో అందరి పాల్గొనడంతో అభివృద్ధి సాధిస్తామని, జెసిబిలతో మొరి నాలాలు తీస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా ప్రతి అంశంలో అభివృద్ధి చేయాలని అన్నారు.గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంల చాలా పనులు చేస్తోందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి యాదగిరి, ఉపసర్పంచి శ్రీకాంత్ గౌడ్, చాకలి నర్సింహులు, కారోబార్ క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత




గోదావరిఖని మార్చ్-12(విజన్ ఆంధ్ర) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలతో మరణించిన హోంగార్డులు డి. తిరుపతి (801), ఎం. రాములు (272) కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ గురువారం తమ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున మంజూరైన చెక్కులను అందజేశారు. మరణించిన హోంగార్డులు తమ విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు విశేష సేవలందించారని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబాలకు హోంగార్డ్స్ సంక్షేమ నిధి ద్వారా అందించే ఈ సహాయం కొంతమేర ఉపశమనంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## చింతకాయలు తెంపుతుండగా కాలుజారి వ్యక్తి మృతి



అందోల్ మార్చ్ 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)చింత చెట్టు ఎక్కి చింతకాయలు దులుపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ఇస్లాంపుర గ్రామానికి చెందిన రాజ నాల హరికృష్ణ 27 స్థానికుడైన మృతి చెందాడు. గురువారం నాడు మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఈర్ల అనిల్ రెడ్డి తోటలో పనికి వచ్చాడు. తోటలోని చింత చెట్టు ఎక్కి చింతకాయలు దులుపుతుండగా కాలుజారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పెద్ద శంకరంపేట లోని సంగమేశ్వర ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శంకర్ తెలిపారు

# ఘనంగా సంగం తండాలో మహిళలకు సామూహిక శ్రీమంత

**-మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో దూసుకెళు తున్నారు**

**-మేరా యువభారత్ సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**



బాన్సువాడ మార్చి 12 (విజన్ ఆంధ్ర). ఘనంగా మేరా యువభారత్ సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాన్సువాడ నియోజకవర్గం లోని నసురుల్లాబాద్ మండలం లోని సంగం తండా లో గర్భిణీ మహిళల కు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్య, అంగన్వాడి సూపర్వైజర్ సుమలత చేతుల మీదుగా గర్భిణీ మహిళల కు సీమంతం కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ. ఒకనాడు ఈ దేశంలో మహిళలు వంటింటికి మాత్రమే పరిమితం చేశారు. కనీసం ఓటు హక్కు కూడా లేని రోజులవి చదువుకుందాం అంటే కనీసం ఇంటి గడపను దాటించేవారు కాదు కానీ నేడు అదే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతూ అంతరిక్షం లోనూ మహిళలే ముందుకు దూసుకుపోతున్నారు మహిళలు లేని ఇల్లు శూన్యం అలాంటి మహిళల గౌరవించుకో వడానికి ఈ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ వ్యాప్తం గా నిర్వహిస్తున్నారు. అందులో సంగం గ్రామం లో యువకులు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు మా తరపున వారికి కృతజ్ఞతలు నేడు ప్రపంచ వ్యాప్తం గా చూసుకుంటే ఏ రంగంలో నైనా మహిళల దే కీలక పాత్ర ఇంకా కొన్ని చోట్ల మహిళల కు సరైన స్థానం లభించడం లేదు మహిళా అంటే అబలా కాదు అని నిరూపించుకు నే మరింత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ. మహిళా దినోత్సవం సందర్భంగా మా గ్రామంలో ప్రతి సంవత్సరం గర్భిణీ మహిళలకు సరికొత్తగా ఒక అన్నయ్యగా ఈ సీమంతం కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహిస్తున్నాము అలాగే మా గ్రామం లో సేవలందిస్తున్న ఒక అంగన్వాడీ టీచర్ ఒక ఆశ వర్కర్, ఏఎన్ఎం, అంగన్వాడి హెల్పర్, పారిశుద్ధ్య కార్మికురాలు ఇలా ఒక రంగంలో కాకుండా గ్రామం లో సేవలందిస్తున్న మహిళ లందరికీ గౌరవించుకోవడం మా గ్రామం యువకుల తరపున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అన్నారు. మహిళలు ఆరోగ్యం గా ఉంటే నే ఇల్లు ఆరోగ్యం గా ఉంటుంది. ఒక సమాజం ఆరోగ్య వంతంగా ఉంటూ దేశం ప్రగతి పథం లో నడుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క మహిళల నో గౌరవించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ లలిత కవిత జుబేదా ఏఎన్ఎం శాంతి ఆశా వర్కర్ అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు అండగా వైన్స్

అనంతగిరి, మార్చి 12 (విజన్ ఆంధ్ర): గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల దందా జోరుగా పెరుగుతుంది. ఏ గ్రామంలో అయినా మెడికల్ షాప్ ఉంటుందో లేదో కానీ వీధికొక బెల్ట్ షాప్ మాత్రం ఉంటుందంటే ఎంత భారీ ఎత్తున మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో ఊహించవచ్చు. ఎలక్షన్ల సమయంలో బెల్ట్ షాపులపై నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినట్టుగా పనిచేస్తున్నారు. ఇది అదునుగా భావించిన బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇష్టానుసారుగా మద్యాన్ని అమ్ముతున్నారు. దీనికి తోడు వీరికి వైన్ షాప్ నిర్వాహకులు కూడా సపోర్ట్ చేయడం విడ్డూరం.

**- ప్రోత్సహిస్తున్న వైన్స్ నిర్వాహకులు**

అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ లైసెన్సు అధికారకంగా ఇచ్చిన ఉన్న వైన్ షాప్ ఉంది. దీని ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరఫరా చేయాలి. ఈ మేరకు వైన్స్ లకు వెళ్లలేని వారు రాత్రి వైన్ షాపులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు స్థానిక బెల్ట్ షాపుల్లోనే మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్స్ నిర్వాహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు మేము చూసుకుంటాం అని భరోసా ఇస్తున్నారనే చర్చలు వినిపిస్తున్నాయి. అందుకుగాను ఒక్కో బీరు సీసాపై పది రూపాయలు, మద్యం బాటిల్ పై పది నుంచి 30 వరకు వసూలు చేస్తున్నారని వినికిడి. బెల్ట్ షాపుల నిర్వాహకులు వినియోగదారుల నుంచి 30 నుండి 50 వరకు వసూలు చేస్తున్నారు. ఈనేపద్యంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. మద్యం మయంగా గ్రామాలు మారుతున్నాయి.

**-ప్రత్యేక అమ్మకం విధానం**

బెల్ట్ షాపు అమ్మకాలకు వైన్స్ లో ప్రత్యేక అమ్మకం విధానాన్ని కూడా ప్రవేశపెట్టారని అర్థం చేసుకోవచ్చు. ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులకు మద్యం అమ్మేందుకు వైన్స్ లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, సాధారణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్ తో పాటు పక్కనే ప్రత్యేక షట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమితి స్థాయిలోనే మద్యం అమ్మాలి కానీ బెల్ట్ షాపు నిర్వాహకుల నుంచి అక్రమంగా వసూలు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్ లు మద్యం సీసాలు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా పెద్ద పెద్ద గ్రామాల్లో ఒక్కో గ్రామానికి 10 పైనే బెల్ట్ షాపులు ఉండగా చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలోనే వేల రూపాయల కాటన్ల మద్యం గ్రామాల్లో విక్రయాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్టుగా వైన్స్ నిర్వాహకులు కూడా సపోర్ట్ చేయడం చర్చనీయాంశం.

**- కిరాణా కొట్టే బెల్ట్ షాప్**

ప్రత్యేకంగా గ్రామాల్లో కిరాణా కొట్టులు నిత్యవసర సరుకులు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసుకుంటారు. వాటిని బెల్ట్ షాపులు గా మార్చి విక్రయాలు జరుపుతున్నారు. ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు ఉండేవి వాటిని కూడా భయం భయంగా నిర్వాహకులు నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులు అంటే మద్యం దుకాణాలు లాగా కనిపించవు కిరాణా షాపులు మాదిరిగానే ఏర్పాటుచేసి మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఏ రాత్రి సమయంలో వెళ్లిన వినియోగదారులకు బెల్ట్ షాపులో మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారి శాఖ, పోలీస్ శాఖ తర్వాత కన్నెత్తి బెల్ట్ షాపులపై దృష్టి పెట్టకపోవడంతో ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు గ్రామాల్లో జోరందుకున్నాయి.

**-అధికారులు చర్యలు తీసుకోవాలి**

గ్రామాల్లో మద్యం మత్తులో అర్ధరాత్రి వేళల్లో గొడవలు జరిగిన సందర్భాలు కూడా మండల వ్యాప్తంగా చాలా వరకు చూశాం. వైన్స్ రాత్రి 10 గంటలకు మూసి వేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు కూడా ఇబ్బందులు కలిగేలా మద్యం బాబులు వ్యవహరిస్తున్నారు. ఇటీవల మండల వ్యాప్తంగా జరిగిన పలు జాతర్ల కార్యక్రమాలలో మద్యం సేవించి గొడవలు జరిగిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. ఈ మేరకు స్థానికంగా ఉన్న కొందరు మద్యం షాపులపై చర్యలు తీసుకొని వాటిని నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.ఏది ఏమైనా మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా వైన్స్ నిర్వాహకుల అండదండలతో నడుపుతున్న బెల్ట్ షాపుల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పరిమితికి మించి మద్యం అమ్మకూడదు అనే విధంగా వైన్స్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయాలని మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు కోరుతున్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం,మార్చి 12(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తూటి లచ్చయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా,ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ తూటి లచ్చయ్య బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,వారి కుటుంబానికి ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.లచ్చయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, లక్కారం గ్రామ సర్పంచ్ చంద్రమౌళి,మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారం గ్రామశాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అలువోజు రవీందర్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,సీనియర్ నాయకులు మల్యాల శంకర్,కళావేన బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి ఎన్నిక చెల్లదని కోర్టుకెళ్లిన రామకృష్ణ



తెలకపల్లి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని ఆలేరు గ్రామ సర్పంచి ఎన్నిక చెల్లదంటూ అదే గ్రామానికి చెందిన సర్పంచిగా పోటీ చేసిన అభ్యర్థి బీరగాళ్ళ రామకృష్ణ కోర్టులో పిటిషన్ వేశారు గురువారం తెలకపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 11న సర్పంచిగా ఎన్నికైన ఆనంద్ తన నామినేషన్ సందర్భంగా నిబంధనల ప్రకారం సొంత వివరాలు పూర్తిగా తెలుపలేదని ఆరోపించారు ఆయనపై రెండు క్రిమినల్ కేసులు బైకు ఇతర ఆస్తుల వివరాలు తెలియ చేయలేదని ఆరోపిస్తూ పిటిషన్ వేశారు తన పిటిషన్ పై ప్రిన్సిపల్ నాగర్ కర్నూల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి నోటీసులు జారీ చేసినట్లు బీరగాళ్ల రామకృష్ణ తెలిపారు.

## గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వేడుకల్లో బండి రమేష్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 12 : గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. బిషప్ ఆర్.ఏ. పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అన్నారు. మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు.
కార్యక్రమంలో గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, దినేష్ కుమార్, శివ చౌదరి, సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, నాయుడు, మదన్ మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు ఎంపికైన వేం నరేందర్ రెడ్డికి అభినందనల వెల్లువ

### ఆత్మీయంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత డాక్టర్ నాగిరెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 12 : ఇటీవల కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డికి పార్టీ శ్రేణుల నుంచి అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని వేం నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నరేందర్ రెడ్డికి తగిన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సుదీర్ఘ సేవలకు, విధేయతకు దక్కిన గౌరవం ఇదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న ఆయన.. ఇకపై పార్లమెంటు (రాజ్యసభ) వేదికగా రాష్ట్ర హక్కుల సాధన కోసం తెలంగాణ గొంతుకను జాతీయ స్థాయిలో బలంగా వినిపిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



సీనియర్ నాయకుడైన నరేందర్ రెడ్డికి అధిష్టానం పెద్దల సభలో అవకాశం కల్పించడం పట్ల కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భరత్ నగర్ కాలనీ వాసుల పక్షాన నాగిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మార్చి 17న ఆందోళనలు -- 18 నుంచి సేవ్ సింగరేణి జాతా

బెల్లంపల్లి, మార్చి 12 విజన్ ఆంధ్ర : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 17న అన్ని మైన్స్, విభాగాల్లో ధర్నాలు, నల్ల బ్యాడ్జీలతో ఆందోళనలు నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. అలాగే మార్చి 18న శ్రీరాంపూర్‌లో "సేవ్ సింగరేణి జాతా" ప్రారంభించి అన్ని ఏరియాల్లో కార్మికులను చైతన్యపరచనున్నట్లు చెప్పారు. మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, ఏప్రిల్‌లో చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణను నిలిపివేయడం వల్ల అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు పోస్టింగ్ ఇవ్వాలని




డిమాండ్ చేశారు.
బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు రాకపోవడంతో సంస్థ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి, దాసరి తిరుపతి గౌడ్, మీనుగు లక్ష్మీనారాయణ, గొల్ల శ్రీనివాస్, డి.ఆర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు పట్టణ అభివృద్దే మా ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకుడు రితీష్ రెడ్డి

బద్వేలు, మార్చి 12 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణ అభివృద్దే మా ధ్యేయమని బద్వేలు మాజీ శాసనసభ్యులు విజయమ్మ, యువ నాయకుడు రితీష్ రెడ్డి అన్నారు పట్టణంలోని వారి స్వగృహంలో గురువారం ఉదయం మున్సిపాలిటీ లోని ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో విజయమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బద్వేల్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అదేవిధంగా రితీష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ తో కలిసి బద్వేలు మున్సిపాలిటీ అవసరమైన నిధులను తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు అదేవిధంగా అమృత పథకం కింద సుమారు 120 కోట్ల వ్యయంతో బద్వేల్ పట్టణంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు అదేవిధంగా నాగుల చెరువు సుందరీ కరణ కోసం ప్రత్యేకంగా నీటి వనరులు తీసుకురావడం



జరిగిందన్నారు బద్వేలు పట్టణంలో ఎప్పుడూ లేనివిధంగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ, నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే రోడ్లు వేయాలని సంకల్పంతో వార్డుల వారీగా గుర్తించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు డ్రైనేజీ వ్యవస్థ కు32 కోట్ల నిధులు మంజూరు కోసం డి పి ఆర్ ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి తయారు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, నరసింహనాయుడు, వెంగల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు

## రామగుండం గురుకుల కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ..

గోదావరిఖని మార్చ్-12(విజన్ ఆంధ్ర) : పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా రామగుండం గురుకుల మహిళా కళాశాలలో గురువారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం సలహాదారులు సురేష్ సహకారంతో గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కవ్వంపల్లి సతీష్ అధ్యక్షత వహించారు.
ముఖ్య అతిథులుగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం ఎస్ఐ సంధ్య హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైందని, కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌విపి రజిత, జెవిపి రజిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి మురళీ, ప్రధాన కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి బాదె అంజలి, కార్యదర్శులు సంధ్యారాణి, రజితతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు..



## 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

వేములవాడ ఆర్సి, మార్చి 12 (విజన్ ఆంధ్ర) : గురువారం జెడ్పిహెచ్ఎస్ ఎన్గల్ పాఠశాలలో పదవ తరగతి 2025-26 బ్యాచ్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శోభారాణి సుధాకర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆ లక్ష్య సాధన దిశగా క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలకు ముందు లేదా పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని తెలిపారు.

తదనంతరం ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్టులపై విద్యార్థులకు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ప్రతిభా విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగ తిరుపతి, పాఠశాల విద్యా సలహాదారు గడ్డం దేవయ్య, ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, పారం లక్ష్మీనారాయణ, కృష్ణ చైతన్య, సుస్మిత, వీరగోని చైతన్ గౌడ్, కవిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**- కెరీర్ గైడెన్స్, బాలికల సాధికారత, స్వీయ రక్షణపై నిపుణుల దిశానిర్దేశం**

**-పది పరీక్షలపై విద్యార్థులకు పకడ్బందీ సూచనలు**

**- విద్యార్థులకు 100 యోగా మ్యాట్స్ అందజేసిన హెచ్ఎం అంజిలయ్య**

?మర్పల్లి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, భవిష్యత్ దిశానిర్దేశమే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పలు అవగాహన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కెరీర్ గైడెన్స్, బాలికల సాధికారత, ఆదర్శ వ్యక్తులతో ముఖాముఖి, స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్), మరియు యోగా తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సులకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.?ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా లైఫ్ కోచ్, స్కిల్ ట్రైనర్ బి. నవీన్ కుమార్, సైకాలజిస్ట్ రామసాగరి, బి. సపంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్న విద్యా అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలి, సరైన కెరీర్‌ను ఎలా ఎంచుకోవాలి, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై విలువైన సూచనలు చేశారు. ముఖ్యంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టి, సమయపాలన పాటిస్తూ, ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలు ఎలా సాధించాలో వివరించారు.బాలికల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నిపుణులు, సమాజంలో వారి పాత్ర, నాయకత్వ లక్షణాలు, ధైర్యంగా ఎలా ముందుకు సాగాలో ఆదర్శ వ్యక్తుల ఉదాహరణలతో వివరించారు. ఈ సదస్సులో పాల్గొన్న పోలీస్ ఏఎస్ఐ విద్యార్థులకు పలు చట్టాలపై




ప్రాథమిక అవగాహన కల్పించడంతో పాటు, ఆపద సమయంలో బాలికలకు ఉపయోగపడే స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) మెలకువలను సూచించారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అంజిలయ్య తన వంతు సహకారంగా విద్యార్థులకు 100 యోగా మ్యాట్‌లను ఉచితంగా అందజేశారు. అనంతరం సదస్సుకు విచ్చేసిన ముఖ్య అతిథులను హెచ్ఎం అంజిలయ్య కు ఘనంగా సన్మానించి, మెమెంటోలు ప్రదానం చేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం అందరి మన్ననలు పొందింది.

# టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్లు అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న 42 మంది విద్యార్థులకు సౌమిత్రి రంగాచార్యులు మెమోరియల్ ట్రస్ట్ (ఎస్ ఆర్ ఎమ్ టి) ఆధ్వర్యంలో పరీక్షల కిట్లు గురువారం పంపిణీ చేశారు. రంగాచార్యులు సతీమణి కృష్ణకుమారి వారి కుటుంబ సభ్యులు లక్ష్మణ చార్యులు, రామాచార్యులు, వరుణాచార్యులు పరీక్షల కోసం పాడ్, పెన్నులు, పెన్సిల్స్, హాల్ టికెట్ కవర్ తో కూడిన కిట్లను అందించినట్లు ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్ కుమార్, డి శ్రీనివాస్, రవీందర్, ఎం శ్రీనివాస్, మురళి, అనసూయ, కృపమ్మ, సలావుద్దీన్, పిడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో మైనర్ బాలికకు అబార్షన్!

**విచారణలో ఆధారాలు సేకరించిన పోలీస్ అధికారులు!**

**కేసును సవాల్ గా తీసుకున్న నాగర్ కర్నూల్ డిఎస్పి,సిఐ, ఎస్సై శ్రీనివాసులుతో పాటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మరో ఇద్దరూ జైలుకు**

**నాగర్ కర్నూల్ ఎస్పీ, డీఎస్పీ,సీఐ, ఎస్ఐలకు అభినందనలు తెలిపిన కొల్లాపూర్ ప్రజలు**

కొల్లాపూర్ మార్చి 12 :(విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో గత కొన్ని రోజుల క్రితం ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేశారన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి కొల్లాపూర్ సిఐ మహేష్ ఎస్ఐ బండారి సురేష్ జిల్లా వైద్యాధికారి రమేష్ లు కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి విచారణ చేపట్టారు. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలను మీడియా ముందు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు జిల్లా వైద్యాధికారి రమేష్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణానికి చెందిన సాయి కృప ప్రైవేటు హాస్పిటల్ యజమాని శ్రీనివాసులు కొండతో పాటు ఆసుపత్రులో మరొక ఇద్దరు వైద్యురాలును, 14 రోజుల రిమాండ్కు కొల్లాపూర్ కోర్టు ఆదేశించడంతో కొల్లాపూర్ పోలీసులు మహబూబ్ నగర్ జైలుకు నిందితులను తరలించారు.కొద్ది రోజుల కిందట సాయి కృపా ఆస్పత్రిలో ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేయించిన ఘటనలో ఎస్పీ ఆదేశాలతో నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కొల్లాపూర్



పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి పూర్తి ఆధారాలను సేకరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బుధవారం సాయంత్రం డిఎంహెచ్వో రవికుమార్ నాయక్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. సుమారు మూడు గంటల పైన విచారించి ఎక్రేస్ గదులను సీజ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

**శ్రీనివాస్ కొండ శెట్టి మహబూబ్నగర్ జైలుకు**

అయితే గురువారం నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ విచారణలో అబార్షన్ కేసులో నిధితుడైన శ్రీనివాసులు కొండ శెట్టిని అదుపులోకి తీసుకొని అబార్షన్ కి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించారు. అనంతరం కొల్లాపూర్ కోర్టులో హాజరుపరిచారు.కోర్టు ఆదేశాల మేరకు శ్రీనివాసులు కొండ శెట్టి తో పాటు గైనకాలజిస్ట్ భవ్య శ్రీ, సిబ్బంది స్వాతిని జైలుకు తరలించారు.అయితే దీనిపై అతనిని అదుపులోకి తీసుకొని మరింత విచారణ చేపడితే గతంలో ఆస్పత్రిలో జరిగిన బాగోతాలు, అతని బాధితుల అంశాలు మరెన్నో వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్లు అధికారులు**

ఓ మైనర్ బాలిక అబార్షన్ కేసులో నిందితుడిగా ఉన్న కొండ శ్రీనివాసులు శెట్టి అతను కేసు నుంచి తప్పించుకోవడానికి , జైలుకు వెళ్లకుండా అనేక విధాలుగా ప్రయత్నాలు చేశారు అని ఆరోపణలు వచ్చాయి. కానీ అందరూ ఒకేలా ఉంటారనుకోవడం అతని మూర్ఖత్వం అని పట్టణ ప్రజలు అంటున్నారు. సిన్సియారిటీకి మారుపేరు అయిన నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్, కొల్లాపూర్ సిఐ కె మహేష్, స్థానిక ఎస్ఐ బండారు సురేష్ ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు.ఎట్టి పరిస్థితుల్లో కేసులోని నిందితులు తప్పించుకోవద్దని అన్ని ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. మొత్తానికి గౌరవ న్యాయస్థానం నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది. కొన్ని రోజుల క్రితమే గంజాయి కేసును చేదించిన పోలీసు అధికారులు, మరో రెండు రోజుల్లోనే ఈ కేసును చేదించారు.మరి ఆ ఆసుపత్రి సీజ్ అంశం వైద్యశాఖ అధికారుల నుంచి తెలియాల్సి ఉంది.

**ఈ విషయంపై కొల్లాపూర్ సిఐ మహేష్ వివరణ కోరగా**

జిల్లా డిఎస్పి ఆధ్వర్యంలో కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించామని , నిందితులు తప్పించుకోకుండా అన్ని ఆధారాలను కొల్లాపూర్ కోర్టులో సబ్మిట్ చేశామని కొల్లాపూర్ సిఐ మహేష్ తెలిపారు. అన్ని ఆధారాలను పరిశీలించిన గౌరవ కొల్లాపూర్ న్యాయస్థానం నిందితులకు 14 రోజుల రిమాండ్ ను విధించిందని సిఐ మహేష్ తెలిపారు.



### కోతుల దాడిలో బైక్ పై వెళుతున్న

# వ్యక్తికి తీవ్ర గాయాలు

### కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని పాలకవర్గానికి అధికారులకు పట్టణ ప్రజల విజ్ఞప్తి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బైక్‌పై వెళ్తున్న నాగ సముద్రాల గ్రామానికి చెందిన చిరంజీవి అనే వ్యక్తిపై కోతులు దాడి చేశాయి. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చిరంజీవికి గాయలవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. హుస్నాబాద్ పట్టణంలోని రిలయన్స్ టవర్ ప్రాంగణం వద్ద కోతుల బెడద తీవ్రంగా మారిందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఎవరు స్పందించడం లేదని చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు. వివిధ పనుల నిమిత్తం హుస్నాబాద్ వస్తున్న ప్రజలపైన కాకుండా పట్టణంలో ఇండ్లలో వస్తువులు ఎత్తుకు వెళు న్నాయని పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులపై,వృద్ధులపై దాడులు చేస్తున్నాయని పట్టణ ప్రజలు తెలిపారు. మరియు బైక్‌పై వెళ్తున్న వ్యక్తిపై కోతులు హఠాత్తుగా దాడి చేయడంతో తనకు గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం, ఇటీవల ఆ ప్రాంతంలో కోతుల సంచారం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం మున్సిపల్ అధికారులు కోతుల బెడదపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట మార్చి 12 ( విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళిక విధంగా నిర్వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహచర ఎమ్మెల్యేలు కలిసి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాక సమావేశంపై ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 99 రోజుల ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమం జూన్ 12 వరకు కొనసాగుతుందని సర్పంచి నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరు స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు పెండింగ్ ఫైల్స్



పరిష్కారం పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుందన్నారు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారులు దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మార్కెట్ కమిటీ చైర్మన్లు సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

### సిరిసిల్ల సెస్ కార్మికుల 72 గంటల

# విధుల బహిష్కరణకు మద్దతు

### - కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల సహకార విద్యుత్ కో-ఆపరేటివ్ సొసైటీ (సెస్) పరిధిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తమ హక్కులు, సమస్యలు, ప్రమోషన్ల కోసం చేపట్టిన 72 గంటల విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమానికి పలువురు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలో ఎండి, వానలో తడిసి, చలిలో వణుకుతూ ప్రజలకు విద్యుత్ సేవలు అందించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, భద్రతా చర్యలు, ప్రమోషన్ల విషయంలో సెస్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కార్మికులపై శ్రమ దోపిడీకి నిదర్శనమని పేర్కొన్నారు. పాలకవర్గం సుఖ సంతోషాలతో లాభాలు పొందుతుండగా, కార్మికులు మరియు ఉద్యోగులు మాత్రం అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సెస్ పాలకవర్గం కార్మికుల సమస్యలను పరిష్కరించే స్థితిలో లేకపోతే సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రభుత్వం కార్మికులు,



ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటుందని అభిప్రాయపడ్డారు. సెస్ పాలకవర్గం వెంటనే స్పందించి 72 గంటల విధుల బహిష్కరణ ద్వారా నిరసన తెలుపుతున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి న్యాయపరమైన హక్కులను నెరవేర్చాలని కోరారు.

# ఉగాది సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### - దేశపతి శంకర్ శర్మ



గజ్వేల్, 12 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనము, పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేశపతి శంకర్ శర్మ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య తరపున బ్రాహ్మణ బంధువులందరికీ నమస్సులని, ఈ నెల 15.3.2026 ఆదివారం రోజున శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనము, పంచాంగ ఆవిష్కరణ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ విచ్చేస్తున్నారని, బ్రాహ్మణ బంధువులందరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయగలరని కోరారు. సమయం కవి సమ్మేళనం. సా.3 నుండి 5 వరకు, ఆ తరువాత పంచాంగ ఆవిష్కరణతో కార్యక్రమం 6 గంటలకు ముగుస్తుందని తెలిపారు. కవి సమ్మేళనానికి సంబంధించి కవులు మీ పేర్లను, మీతో పాటుగా తెలిసిన వారు ఎవరైనా సరే, పేర్లను సంఘ ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్ రావు, 9849302525 నంబరుకు పంపించగలరు.

## తాడుకోలు గ్రామం లో వ్యక్తి అదృశ్యం



బాన్సువాడ మార్చ్ 12 (విజన్ ఆంధ్ర). తాడుకోల్ గ్రామం లో గురువారం వ్యక్తి అదృశ్యం అయినట్లు బాన్సువాడ స్టేషన్ హౌస్ అధికారి తుల శ్రీధర్ తెలిపారు. తాడుకోలు గ్రామం లో వ్యక్తి అదృశ్యం కేసు నమోదు కేసు వివరములు గూడెంల సాయిలు, తండ్రి పేరు: సాయిలు, వయసు: 45 సంవత్సరాలు, కులం గుండ్ల, వృత్తి చేపలు పట్టుట, నివాసం: తాడుకొల్ గ్రామానికి చెందిన వ్యక్తి ఈనెల 11 న సాయంత్రం నాలుగు గంటల సమయం లో చేపలు పట్టడానికి వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. సాయిలు ఆచూకీ గురించి చుట్టు పక్కల అంతట వెతికిన ఎలాంటి జాడ తెలియ లేదు సాయిలు ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు తెల్లదొతి, తెలుపు రంగు చొక్కా, ఎరుపు రంగు టవాలు ధరించి కలవడం సాయిలు ఆచూకీ తెలిసినవారు బాన్సువాడ పోలీసు స్టేషన్ లో తెలియజేయగలరు.

## గ్యాస్ లీకేజ్ పై విద్యార్థులకు అవగాహన

చిలుకూరు మార్చి 12 :( విజన్ ఆంధ్ర) : గురువారం పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల యందు వంటగ్యాస్ లీకేజీ, పేలుడు పైన ఫైర్ స్టేషన్ సిబ్బంది అవగాహన విద్యార్థులకు కల్పించారు. విద్యార్థులలో అవగాహన కల్పించి పలు ప్రశ్నల ద్వారా విషయాన్ని రాబట్టారు ప్రదర్శన ద్వారా అగ్ని ప్రమాదాల నుంచి వంట గ్యాస్ లీకేజీ ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవా లో భవనాలపై నుంచి కిందికి మనుషుల్ని తాడు కట్టి ఎలా కిందికి దింపాలనో తదితర విషయాల మీద అవగాహన కల్పించారు ఈ సమావేశంలో పాఠశాల హెడ్మాస్టర్ రాజారావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆరు నాగయ్య,ఎఫ్ ఎఫ్ టి ప్రవీణ్ ఫైర్ ఫైటర్స్ డి ప్రకాష్ బి వీరబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



## ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం, మార్చి 13 - 2026

### గ్రామాల అభివృద్ధే..

# రాష్ట్ర ప్రగతికి పునాది..



-ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేయాలి - ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సక్సెస్‌లో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ - అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం

2లో

### రంజాన్ మాసం ..

# సహనానికి ప్రతీక..

-కలెక్టర్ సత్య శారద - ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే రేవూరి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే



3లో

### అంతర్ జిల్లా విద్యుత్ మోటార్ల ..

# దొంగల ముఠా అరెస్టు..

**71 విద్యుత్ మోటార్లు ,**

**రెండు వాహనాలు స్వాధీనం**




3లో

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది

**ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**సంక్షేమం, ప్రజా సేవను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సక్సెస్ లో అందరూ భాగస్వాములు కావాలి**

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఒక రోజు శిక్షణ**




**వరంగల్ / గీసుగొండ మార్చి12(విజన్ ఆంధ్ర) :** గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రగతికి పునాది అని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్ర తినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మరియపురం గ్రామంలోని ఏస్ఎస్ ఫంక్షన్ హాల్ లో 'ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక'పై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదట నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సర్పంచ్ నుంచి మంత్రి వరకు అందరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా అధికారులు పనిచేస్తూ సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం. పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, గ్రామాలు, పట్టణాల్లో పరి శుభ్రత కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే మన పనితీరుకు ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుధ్యం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి శానిటే షన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని, పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. గ్రామపంచాయతీలు అవసరమైన మొక్కల కోసం ఇండెంట్ పంపితే సంబంధిత శాఖ ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు చేసిన సేవలు మాత్రమే చిరస్థాయిగా నిలుస్తాయని, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని మంత్రి సూచించారు.అనంతరం రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.నూతన ప్రజాప్రతినిధులకు ప్రాథమిక అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ప్రతి గ్రామపంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు . స్వయం సమృద్ధితోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమన్నారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని సక్రమంగా పాలన చేస్తే మంచి పేరు వస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ మూడంచల వ్యవస్థ నుండి ఐదు అంచల వ్యవస్థ తీసుకొచ్చి గ్రామపంచాయతీల బలుపేతానికి కృషి చేశారు. 29 ప్రధాన అంశాలపై గ్రామ పాలన చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. గంగాదేవి పల్లి జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపునాకు గల ముఖ్య కారణం కూసం రాజమౌళి గారి కృషి మరువలేనిది అన్నారు. వారి సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామ పరిపాలన ప్రజల భాగస్వామ్యంతో చేసినప్పుడే ప్రతి సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలన్నారు

ఈ కార్యక్రమానికి ముందు ఇటీవల మరణించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజ మౌళికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు మంత్రి చేతుల మీదుగా ఐడెంటిటీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట, నర్సంపేట చైర్ పర్సన్లు సారంగపాణి, పెండ్యాల లక్ష్మీ, డీసీపీ అంకిత్ కుమార్, డీఎఫ్ వో అనుజ్ అగర్వాల్. అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వైవీ గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీవో కల్పన, జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు, జీడబ్ల్యూ ఎంసీ పరిధిలోని కార్పొ రేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కూసం రాజమౌళికి కొండా సురేఖ నివాళి

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఇటీవల మృతి చెందగా గురువారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వారి నివాసానికి వెళ్లి రాజమౌళి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజే తారు. గ్రామాభివృద్ధికి కూసం రాజమౌళి చేసిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.






# రంజాన్ మాసం సహనానికి ప్రతీక

**కలెక్టర్ సత్యశారద**
**ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**
**ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి12(విజన్ ఆంధ్ర) :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని జాన్‌పాక గోల్డెన్ విల్లాలో గురువారం ముస్లిం మైనారిటీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రివూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. 15వ, 16వ, 17వ డివిజన్లు మరియు గీసుగొండ మండల పరిధిలోని ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, సహనం, పరస్పర సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లా దయా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థనలు చేశారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మపరిశీలన, సహనం, దాతృత్వం మరియు సోదరభావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో






పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని కోరుతూ అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుమ, తహసీల్దార్ రియజుద్దీన్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.







# అంతర్ జిల్లా విద్యుత్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

## 71 విద్యుత్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 12(విజన్ ఆంధ్ర) :** వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 7 మంది నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ, ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన సిరిగిరిప్రసాద్ (26), మంచిర్యాల జిల్లాకు చెందిన మోతే రాజు(25), గోదావరిఖనికి చెందిన టేకు నవీన్, మంచిర్యాలకు చెందిన మోటం తిరుపతి, వారణాసి లక్ష్మణ్ (26), మోటం నరేష్ (25), వస్తం భీమేష్(28) గా గుర్తించారు.నిందితులు మద్యం సేవించడం, తమ జల్సాలకు అలవాటు పడ్డారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు విచారణలో వెల్లడైందని సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత తెలిపారు. నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని




కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఏసీపిలు పి.సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.
వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ, కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ.రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ ~~~~~ మొహమ్మద్ సల్మాన్ పాషా, శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కా నిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్.ఐ దిలీప్ మరియు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

## మృతునికి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు



**పర్వతగిరి మార్చి 12 విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం,నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తూరు వెంకటయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ మరణించాడని తెలియగా వారి ఇంటికి మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, మూడు గోపాల్ వెళ్లి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు. మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన వయసు రిత్యా 100 సంవత్సరాలు నిండిన తన పనులు తాను చేసుకుంటూ చివరి వరకు ఎవరిని కష్టపెట్టకుండా ఒకరిపై ఆధారపడకుండా భర్త భార్యకు భార్య భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ కొత్తూరు వెంకటయ్య మంచి మనసున్న మహనీయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందని తెలిపారు.వీరితోపాటు గ్రామస్తులు మాజీ సర్పంచ్ కొత్తూరు రామ్మోహన్, మాజీ ఉప సర్పంచ్ బొమ్మెర లింగమూర్తి, కొత్తూరు రవి, కొత్తూరు అశోక్, కొత్తూరు వీరేందర్, గోగుల బాబు, కందికట్ల ప్రవీణ్, కొత్తూరు శ్రావణ్ వార్డు మెంబర్, మరియు గ్రామస్తులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గడ్డి మందును నిషేధించాలి :ఎంపీ రవిచంద్ర



**వరంగల్ మార్చి 12 విజన్ ఆంధ్ర ):** బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఈరోజు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ ని వారి కార్యాలయంలో కలిసి రాష్ట్రంలో గడ్డి మందును నిషేధించాలని కోరారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు



**పర్వతగిరి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):** రాష్ట్రమాజీమంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు - ఉషమ్మ పుణ్య దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నన్నూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదర్శ దంపతులు, ఈ వేడుకలకు పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , తొర్రూర్ పట్టణ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్ రావు హాజరై పుణ్య దంపతులను శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):**పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ కొత్తూరు రవి గారి పెదనాన్న కొత్తూరు వెంకటయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మృతుడి కుటుంబానికి పార్టీ పరంగ, ప్రభుత్వపరంగ అన్ని రకాలుగ ఆదుకుంటామని వారికి భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ జంపనాయక్, ఉపసర్పంచ్ రొల్లకల్ సర్పంచ్ దేవి - మాంగ్య నాయక్, ఉపసర్పంచ్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు స్కైలాబ్, భాస్కర్, నరసింహ, కందికట్ల అశోక్, లింగమూర్తి, వార్డ్ మెంబర్ శ్రవణ్ మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళికి నివాళి

### దివంగత కూసం రాజమౌళి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

### పర్వతగిరి గ్రామ సర్పంచు చీదురు శంకర్

### అన్నారం షరీఫ్ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్



పర్వతగిరి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ. శే.కూసం రాజమౌళి చిత్రపటమనకు పర్వతగిరి మండల గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, అన్నారం షరీఫ్ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, కల్లెడ సర్పంచ్ తక్కల్లపల్లి శ్రీనివాస్, దుప తండా సర్పంచ్ ధర్మ సుధ తిరుపతి, పెద్ద తండా సర్పంచ్ భూక్య సుశీల అందరు పూలమాల వేసి నివాళులు అర్పించినారు.

అన్నారం షరీఫ్ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ మాట్లాడుతూ గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం తీసుకొచ్చి, గంగదేవిపల్లి గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయడంలో రాజమౌళి కీలక పాత్ర పోషించారని అన్నారం షరీఫ్ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, విద్య, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు వంటి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు గంగదేవిపల్లిని సందర్శించి గ్రామాభివృద్ధి నమూనాను అధ్యయనం చేసే స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూసం రాజమౌళిదేనని సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ తెలిపారు.

పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ రాజమౌళి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి మరణంతో శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులకు పర్వతగిరి మండల సర్పంచ్ ల తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పర్వతగిరి మండల సర్పంచులము అందరు గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కీ. శే.కూసం రాజమౌళి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ అభిరుద్ధికి కృషి సేస్తామని తెలిపారు.

## పర్వతగిరి లో ఎస్ఎస్సి విద్యార్థులకు విజయోస్తు నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులు



**పర్వతగిరి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో పదవ తరగతి చదివే 81 మంది విద్యార్థిని విద్యార్థులకు విజయోస్తు కార్యక్రమాన్ని ఆ పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాలలో మన పాఠశాల మండల మొదటి ర్యాక్ నిలవాలని, మన పాఠశాల లక్ష్యమని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఎస్ఎస్సి లో 100% ఫలితాలు సాధించాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ పర్వతగిరి జడ్పీ ఎచ్ ప్రభుత్వ పాఠశాలల 10 వ తరగతి విద్యార్థులు ప్రతిభగల పరీక్షలు వ్రాసే సమయంలో ప్రతి రోజు సమయం వృధా చేయకుండా పరీక్షలు రాసి ర్యాంకులు సాధించి పిదుగులని నిరూపించాలని కోరారు. స్టాఫ్ సెక్రటరీ బి పరశు రాములు మాట్లాడుతూ పరీక్షలు పాస్ కావడమే విద్యార్థుల ధ్యేయం కాదని జీవితంలో విజయం సాధించడమే ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ మనోహర్, శాంతి కిరణ్, డాక్టర్ మడత భాస్కర్, డి రవికుమార్, ఐ ,రమేష్ బాబు, పి అనిల్ కుమార్, డి రవి కుమార్ డి రాధాకృష్ణకుమారి ఎల్ రజిత ఎం రాజలక్ష్మి రేఖ మేడమ్ మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించాలి

### కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

### తాటిపాముల వెంకట రాములు (రాష్ట్ర అధ్యక్షులు బీసీ హక్కుల సాధన సమితి)



**వరంగల్, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ) :** శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఎన్నో హామీలను ప్రకటించి ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని బీసీ హక్కుల రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయనందుకు నిరసనగా, బడ్జెట్లో బీసీలకు 55వేలకోట్లు కెటాయింపులు చేయాలనీ కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో వెంకట్ రాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటరాములు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం బీసీలకు బడ్జెట్లో 20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గడిచిన రెండు సంవత్సరాలలో 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి అందులో కేవలం 6,000 కోట్లు మాత్రమే బీసీలకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు అది కూడా ఇందిరమ్మ చీరలకు ఇందులో నుంచే 2500కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఓదెల భద్రయ్య ఓదెల రవి అడ్డగట్ల యువరాజ్ రామగిరి రామస్వామి ,గాజుల సుమలత, శారద కవిత సలేహా సుల్తానా జి రజిత రేష్మ అమరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర పథకాలపై కార్యకర్తలకు అవగాహన

**- గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి పిలుపు**

**బీజేపీ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్**



**వరంగల్ / పర్వతగిరి, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):**పర్వతగిరి మండలంలో రెండు రోజులుగా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ రెండు రోజుల తరగతులు గురువారం మధ్యాహ్నంతో విజయవంతంగా ముగిశాయి. పార్టీ కార్యకర్తలకు సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై స్పందించే విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రశిక్షణ తరగతులకు జిల్లా కన్వీనర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ హాజరైనారు.మొత్తం ఏడు శిక్షణా అంశాలపై ఏడుగురు ప్రముఖ వక్తలు పాల్గొని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ తరగతులకు పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. కార్యకర్తలు ఆసక్తిగా శిక్షణలో పాల్గొని నాయకులు తెలిపిన సూచనలు, మార్గదర్శకాలను శ్రద్ధగా గమనించారు.

ఈ సందర్భంగాప్రశిక్షణ తరగతులకు వరంగల్ జిల్లా కన్వీనర్ బన్న ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రశిక్షణ మహాబియన్ జిల్లా కన్వీనర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంజుల రెడ్డి,మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో వక్తలుగా అడుపరాజు,సుల్తాన్ రాజు, మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్,జాటోత్ రవి, యువమోర్చా మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్,బత్తిని జలంధర్, తొర్రి లక్ష్మణ్. రాముపలువురు పార్టీ నాయకులు, మండల స్థాయి బాధ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యంతో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కృషి...

**రూ.1 కోటి 35 లక్షల రూపాయల పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన..**

**ప్రజల మధ్యలోనే పాలన... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం: ఎమ్మెల్యే నాగరాజు**



**వరంగల్ మార్చి12(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిని నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం మరియు స్థానిక అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు తెలిపారు. గురువారం 1వ డివిజన్ పరిధిలో రూ. 1. 35 కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో ప్రారంభించిన పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణకుమారి, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, కాంగ్రెస్ నాయకులు కొంక హరిబాబు, గద్దం శివరాం ప్రసాద్, చిర్ర రాము, రవి యాదవ్, నన్నబోయిన రమేష్ యాదవ్, అరుణ్, కమలాకర్ తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీకాలతోనే పశువులకు వ్యాధి రక్షణ

**పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు**



**సంగెం మార్చి 12 విజన్ ఆంధ్ర :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల నిర్వహించి పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు మాట్లాడుతూ పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు వేయడం ద్వారా ప్రాణాంతక రోగాల నుంచి కాపాడ వచ్చాని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల మొత్తంగా ఉండాలని సరైన పోషకాహారం, సకాలంలో టీకాలు వేయించడం ద్వారా పశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యమంలో సిబ్బంది వేణుగోపాల్, కమలాకర్, గుండేటి బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దంపతుల 50వసంతాల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**పర్వతగిరి /రాయపర్తి మార్చి 12 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వెంకటేశ్వరపల్లి లో తెలంగాణ తిరుపతి గా ప్రసిద్ధి చెందిన పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు స్వామి వారి సన్నిధిలో బంధుమిత్రుల, స్నేహితులు,శ్రేయోభిలాషులు, కార్యకర్తల మధ్యలో ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించగా కనులారా స్వామి వారి కల్యాణోత్సవం తిలకించారు. అనంతరం ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భోజనాలను భక్తులకు వడ్డించారు. కార్యక్రమం పూర్తి అయిన తరువాత బంధు మిత్రులు, కార్యకర్తలు అందరూ బోకేలు, శాలువాలు కప్పి పెళ్లి రోజులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జనుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్, మాజీ ఎంపీటీసీ అయిత రామ్ చందర్, లేతకుల రంగారెడ్డి, సంతోష్, చందు రాము స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్,మార్చి 12 ( విజన్ ఆంధ్ర ) :** ప్రజా పాలన – – పట్టణ ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పనులను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని సూచించారు. సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రోజా రాణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి దయ్యాల శ్రీనివాస్



**వరంగల్ ,మార్చి12(విజన్ ఆంధ్ర) :** వరంగల్ నగరంలో ఈరోజు ఏర్పాటుచేసిన కురుమ సంఘ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దయ్యాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల జనాభా కలిగిన కురుమలకు కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 10000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని అదేవిధంగా కార్పొరేషన్ పాలక మండలి ఏర్పాటు చేయాలని వచ్చే బడ్జెట్లో కురుమలకు అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న కురుమ లకు పార్టీలో కాని ప్రభుత్వంలో కానీ పదవులు నామినేటెడ్ పోస్టులలో కురుమలకు అవకాశాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి దయ్యాల శ్రీనివాస్ కురుమ ఒక ప్రకటనలో తెలిపారు.

### ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ మార్చి12(విజన్ ఆంధ్ర):** హైదరాబాద్ నాంపల్లి లోని గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్గా ఇటీవల ఎన్నికై నేడు ప్రమాణ స్వీకారం చేపట్టిన మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారిని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. సహచర ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ మంత్రి పుష్పలీలా, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, జేబి రాజు, మోత్కుపల్లి నర్సింహులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ఎస్సీ విభాగం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కొంక హరిబాబు, గద్దం శివరాం ప్రసాద్, చిర్ర రాము తదితరులు పాల్గొన్నారు.

# జోయాలుక్కాస్ గోల్డ్ షోరూంను ప్రారంభించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు





**వరంగల్ /హన్మకొండ మార్చి12(విజన్ ఆంధ్ర) :** హన్మకొండ నక్కలగుట్ట లో నూతనంగా ప్రారంభమైన జోయాలుక్కాస్ గోల్డ్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ ఽ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు తొలుత రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి షో రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యాజమాన్యం ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి సన్మానించారు.అనంతరం షోరూం లో నిర్వహించిన ఫ్యాషన్ షో ను తిలకించిన ఎమ్మెల్యే నాగరాజు నిర్వాహకులకు మరియు యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపార వేత్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# కూసం రాజమౌళికి మంత్రి కొండా సురేఖ నివాళి



**వరంగల్ జిల్లా / గీసుగొండ, మార్చి 12** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ కూసం రాజమౌళి గారు ఇటీవల పరమపదించిన సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామాభివృద్ధికి శ్రీ కూసం రాజమౌళి గారు చేసిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి, ఈ దుఃఖ సమయంలో దేవుడు వారికి ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

## నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

## స్టేట్ చీఫ్ ను కలిసిన వన్నాల





**వర్ధన్నపేట , మార్చి 12(విజన్ ఆంధ్ర):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డా.వన్నాల వెంకటరమణ మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.